నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 30, ఆగష్టు 2025 16 పేజీలు



# యూరియా కోసం రైతుల.. గోస

- ఒక్క బస్తాతో సరిపెట్టుకుంటున్న రైతులు
- పిఎసిఎస్‌ల వద్ద బారులు తీరుతున్న రైతులు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 109 పిఎసిఎస్‌లు
- నానో యూరియా పై ఆసక్తి చూపని రైతులు
- కొరత లేదంటున్న అధికారులు
- కొనసాగుతున్న రైతుల ఆందోళనలు

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 109 వ్యవసాయ పరపతి సహకార సంఘాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 46 సహకార సంఘాలు, నల్లగొండ జిల్లాలో 43 సహకార సంఘాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 20 సహకార సంఘాలు ఉన్నాయి. పాలకవర్గాల పదవీ కాలాన్ని మరో ఆరు నెలలపాటు పెంచుతూ ఈనెల 14న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పాత పాలకవర్గాల ఆధ్వర్యంలోనే సంఘాల



2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) : కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వం కోరిన మేరకు యూరియా సరఫరా కాకపోవడంతో యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. ఒక్క బస్తా యూరియాతోనే సరిపెట్టుకుంటున్నారంటే ఎంత మేరకు కొరత ఉందో అర్థమవుతుంది. అధికారులు మాత్రం కొరత లేదంటూ రైతులకు సమాధానం ఇస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే యూరియా కొరత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల వద్ద నిత్యం రైతులు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో ఎక్కడో ఒకచోట నిత్యం యూరియా కోసం రైతులు బారులు తీరుతూ అధికారులతో వాదనకు దిగుతున్న సందర్భాలు ఉన్నాయి. క్యూలో నిలబడిన రైతులు కొంతమంది ఒక్క బస్తా యూరియా కూడా అందకపోవడంతో ఇంటి ముఖం పట్టిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. పరిస్థితులను గమనిస్తే యూరియా కొరత ఉన్నట్లుగా స్పష్టమవుతున్నప్పటికీ అధికారులు మాత్రం కొరత లేదంటున్నారు.





16వ పేజీలో..

# కలెక్టరేట్ భవనాన్ని పూర్తి చేయాలి

- లతీఫ్ సాబ్ గుట్ట బ్రహ్మంగారి గుట్ట ఘాట్ రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలి
- రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ ప్రతినిధి, ఆగస్టు 29 : ప్రభాతవార్త

నల్గొండ కొత్త కలెక్టర్ కార్యాలయ భవనం గ్రౌండ్ ఫ్లోర్ ను డిసెంబర్ లోగా, మొత్తం భవనాన్ని వచ్చే







# నేటి క్యాబినేట్ నిర్ణయంపై.. ఉత్కంఠ

- ఇప్పటికే ఓటరు జాబితాలను విడుదల చేసిన ఎన్నికల కమిషన్
- నేటితో ముగియనున్న అభ్యంతరాల స్వీకరణ

సాయంత్రం లోపు తెలపాలంటూ ఓటరు జాబితాలను పోలింగ్ కేంద్రాల వారిగా క్షేత్రస్థాయి అధికారులుప్రదర్శించారు. రిజర్వేషన్లన. గత 18 నెలలుగా గ్రామాలలో కొనసాగుతున్న

భువనగిరి, ప్రభాతవార్త

నేడు జరగనున్న రాష్ట్ర క్యాబినెట్ సమావేశాలపైనే స్థానిక సంస్థలపై నెలకొన్న ఉత్కంఠతకు తెరదించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి . గత కొంతకాలంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై కొంత గందరగోళం చోటుచేసుకుంది. డేట్ క్యాబినెట్ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్ పై కీలక ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నాయి . ఇప్పటికే ఓటరు జాబితాలను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. వాటిపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న నేటి





2 లో..

# బాలికల ఎస్సీ హాస్టల్‌లో సోదాలు చేసిన ఏసీబీ అధికారులు


- హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది
- ఏసీబీ డిఎస్పి జగదీష్ చందర్

రామన్నపేట ఆగస్టు 29 ప్రభాతవార్త

మండల కేంద్రం లోని ఎస్సీ బాలికల వసతి గృహంలో శుక్రవారం ఏ.సీ.బీ అధికారుల బృందంతో పాటు శానిటరీ అధికారి, తూనికలు కొలతల అధికారి, ఫుడ్ ఇన్స్పెక్టర్ లు కూడా ఈ సోదాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ.సీ.బీ డిఎస్పి జగదీష్ చందర్ విలేకరులతో మాట్లాడారు. తాము తనిఖీలు



2వ పేజీలో..



# యూరియా కోసం రైతుల గోస

(మొదటి పేజీ తరువాయి..)

కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 109 సహకార సంఘాలకు 1,48,983 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముందని డిమాండ్ చేయగా 1,04,174 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేశారు. దీంతో సుమారు 44 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఉమ్మడి జిల్లాకు ఇంకా రావలసి ఉంది. అదునులో యూరియా చల్లకపోతే వరి, పత్తి, మొక్కజొన్న పంటలలో ఎదుగుదల ఆగిపోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. పంట ఎదుగుదల సమయంలో యూరియా అవసరం ఎక్కువగా ఉంటుంది. ఈ క్రమంలోనే రైతులు యూరియా కోసం ఎగబడుతున్నారు. ఆందోళనలు చేస్తున్నారు. అధికారులతో వాదనకు దిగుతున్నారు. వర్షాలు కురుస్తుండడంతో పత్తి పంట ఎర్రబారుతుంది. యూరియా వాడితే పంట ఏపుగా పెరుగుతుందని తద్వారా సమస్యలు తొలుగుతాయని రైతులు అంటున్నారు. కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. పంట కరుకు దశ దాటిపోతే యూరియా వేసిన ప్రయోజనం ఉండదని దిగుబడులు తగ్గి తీవ్రంగా నష్టపోతామని రైతులు అంటున్నారు. వారితోపాటు మెట్ట పంటలు సాగుచేసిన రైతులు సైతం యూరియా కోసం ఎదురుచూస్తూ అందకపోతే పంటల పరిస్థితి ఏమిటి అని ఆవేదన చెందుతున్నారు. ప్రతిపక్షాల నాయకులు కూడా రైతులకు సరిపడా అందించడంలో అధికార పక్షం విఫలమైందని ఆరోపణలు చేస్తూ ఆందోళనలకు దిగుతున్నారు. రైతుల పక్షాన తామున్నామంటూ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. రైతులతో కలిసి ప్రతిపక్ష నాయకులు ఆందోళనలకు కూడా దిగుతున్నారు. ఇది ఇలా ఉండగా సూర్యాపేట జిల్లాలోని హుజూర్నగర్ పట్టణంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ముందు యూరియా కోసం ఈనెల 26న రైతులు బారులు తీరి ఆందోళనకు దిగారు. అదేవిధంగా ఆత్మకూరు ఎస్ మండలం పరిధిలో ప్రధాన రహదారిపై రాస్తారోకో కూడా చేశారు. నడిగూడెం, తెల్లబెల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ముందు రైతులు ఆందోళన చేపట్టారు. ఒక దశలో పోలీసులు జోక్యం చేసుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకురావాల్సిన పరిస్థితి నెలకొంది. సూర్యాపేట జిల్లాలో ఈ ఏడాది ఆగస్టులో 31 వేల మెట్రిషన్ల యూరియా సరఫరా చేసామని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. సెప్టెంబర్ మాసంలో జిల్లాకు 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా అదనంగా మరో 116 వేల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. జిల్లాలో ఈ సంవత్సరం 4.40 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. నాట్లు వేయటం కూడా పూర్తయింది. నానో యూరియా అందుబాటులో ఉన్నప్పటికీ రైతులు మాత్రం ఆసక్తి చూపటం లేదు. భారతదేశంలో తయారయ్యే నానో యూరియా వాడితే ప్రభుత్వంపై భారం తగ్గుతుంది. సూర్యాపేట జిల్లాలో 5600 లీటర్ల నానో యూరియా అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. కానీ కొనుగోలు చేసేందుకు రైతులు ముందుకు రావడం లేదు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు ఒక లోడు యూరియా రాగానే ఒకటి రెండు గంటల్లోనే అయిపోతుంది. ఒక్కొక్క రైతుకు ఒక బస్తా యూరియా ఇచ్చినప్పటికీ కొరత మాత్రం తీరడం లేదు. ఎక్కడ లోపం ఉందో ఎవరికి అర్థం కాని పరిస్థితి నెలకొంది. జిల్లాలో ఆగస్టు మాసంలో 29 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాదా 31 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసామని వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. ఆందోళనలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 50 టన్నులు యూరియా ఇస్తామని అంగీకరించగా ఇప్పటివరకు 35 వేల టన్నులు యూరియా మాత్రమే సరఫరా చేశారు. కానీ మరో రెండు లక్షల టన్నులు యూరియా వస్తేనే రాష్ట్రంలో యూరియా సమస్యకు పరిష్కారం దొరుకుతుందని పలువురు రైతులుఅభిప్రాయపడుతున్నారు. పత్తి పంట చేతికొచ్చేసరికి మూడుసార్లు ఎకరానికి మూడు బస్తాల యూరియా వేయాలని రైతులు తెలిపారు. కానీ అందుకు అనుగుణంగా సకాలంలో యూరియా చల్లకపోతే పైరు ఎదుగుదల దెబ్బతిని దిగుబడి తగ్గి తీవ్రంగా నష్టపోతామని రైతులు వాపోతున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతిరోజు అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ పరిస్థితిని తెలుసుకుంటున్నారు. యూరియా కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం తరపున లేఖ కూడా రాశారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం రసాయన ఎరువుల వినియోగం తగ్గించే లో భాగంగా సరిపడ యూరియా అందించడం లేదని పలువురు రైతులు అంటున్నారు. ఇది ఇలా ఉండగా భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో వరి నాట్లు, పొలాలు నీట మునిగాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. నడిగూడెం, మునగాల, చిలుకూరు, అనంతగిరి తదితర మండలాలలోని పలు గ్రామాలలో వరి పైర్లు నీటి వరదకు నీట మునిగాయి. దీంతో రైతులు తిరిగి నాట్లు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. పెట్టుబడి పెరుగుతుందని రైతులు వాపోతున్నారు. చెరువుల నుండి అలుగులు పోయటం వరద నీరు వరి పొలాల పైకి ప్రవహించటంతో పూర్తిగా కొట్టుకుపోయాయి. ఇసుకమేట వేశాయి. దీంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు యూరియా కొరత మరోవైపు భారీ వర్షాలు కురవడం పంటలు నష్టపోవడంతో రైతులు సమస్యల వలయంలో చిక్కుకొని సతమతమవుతున్నారు. యూరియా కొరత నివారణకు చర్యలు తీసుకోవాలని జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

# నేటి క్యాబినెట్ నిర్ణయం పైననే ఉత్కంఠ

(మొదటి పేజీ తరువాయి..)

ప్రత్యేకఅధికారుల పాలనకు చరమ గీతం పడాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తుంది. సాధ్యమైనంత త్వరగా నోటిఫికేషన్ ఇచ్చేందుకు ఎన్నికల కమిషన్ కసరత్తు పూర్తి చేస్తుంది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకుజిల్లా అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహన కసరత్తును జిల్లాలో దాదాపుపూర్తి చేసారు. పోలింగ్ కేంద్రాల నిర్వహణకు కావల్సిన సామాగ్రిని కొనుగోలుచేయడంతో పాటు ఎన్నికల నిర్వహణకు కావల్సిన బ్యాలెట్ పేపర్లను సైతంముద్రణ పూర్తి చేసారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 1782 గ్రామాలకు ఎన్నికల నిర్వహించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. గతంలో 17 30 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా ప్రస్తుతం అదనంగా మరో 52 గ్రామపంచాయతీలు పెరగడంతో మొత్తం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 17 82 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించే ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసినట్లు కనిపిస్తుంది. యాదాద్రిభువనగిరిజిల్లాలో428గ్రామపంచాయతీలకు ,3704 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు అందుకు కావాల్సిన సామాగ్రిని ఇప్పటికే ఏర్పాట్లు చేసుకున్నట్లు సమాచారం. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామ పంచాయతీలకు, నల్లగొండ జిల్లాలో 868 గ్రామపంచాయతీలకు ఎన్నికల నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. 2020లోజరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ప్రస్తుతం కొనసాగుతున్న గుండాల మండలం జనగామ జిల్లాలో విలీనం అయింది. దీంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో 401 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహిం చారు. ప్రస్తుతం గుండాల మండలం యాదాద్రి జిల్లాలో కొనసాగుతుండడంతో గ్రామ పంచాయతీల సంఖ్య 421కి చేరింది. ఇటీవల మరో7 గ్రామపంచాయతీలను గుర్తిస్తూ నోటిఫికేషన్ జారీ కావడంతో ఆలేరు మండలం బైరన్ నగర్, సాయిగూడెం, మోటకొండూరు మండలం ఆబిద నగర్, పెద్ద బావి,తుర్కపల్లి మండలం గుజ్జవానీ కుంట తండా, ఇందిరానగర్, బొమ్మలరామారం మండలంలోని కాజీపేటలను నూతన గ్రామపంచాయతీ ఆవిర్భవం కావడంతో జిల్లాలో 428 గ్రామపంచాయతీలకు, 3704 వార్డులకు ఎన్నికలు పూర్తి చేసేందుకుఅధికారులు ఏర్పాట్లు పూర్తి చేసారు. ఇదీ ఇలా ఉండగా 1995 మే 30 తరువాఇద్దరు పిల్లలు కంటే ఎక్కువ సంతనం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు ప్రభుత్వం నిర్ణయించడంతో ఆశావాదులు త్రీవ నిరుత్సహానికి లోనయ్యారు. రొటేషన్ పద్ధతిలోఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ కు గతంలోప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. కాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 2020 సంవత్సరంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనరల్ క్యాటగిరికి91, జనరల్ మహిళ క్యాటగిరికి 89, ఎస్టీ జనరల్ క్యాటగిరికి 24, ఎస్టీ మహిళ23, ఎస్సీ జనరల్ క్యాటగిరికి 31, ఎస్సీ మహిళ క్యాటగిరికి 31, బీసీ జనరల్క్యాటగిరికి 56, బీసీ మహిళ క్యాటగిరికి 55 గ్రామపంచాయతీల చొప్పున రిజర్వేషన్లను అమలు చేసారు. అదే ప్రస్తుతం యాదాద్రి జిల్లాలో విలీనం అయి గుండాల మండలంలో జనరల్ క్యాటగిరికి 5, జనరల్ మహిళ క్యాటగిరికి 5, ఎస్టీజనరలకు 2, ఎస్ట్ మహిళ క్యాటగిరికీ 2, బీసీ జనరల్ క్యాట గిరికి 3,బీసీమహిళక్యాటగిరికి 3స్థానాల చొప్పున గ్రామపంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లను అమలు చేసారు. ఎస్సీ క్యాటగిరికి 15 శాతం, ఎస్టీ క్యాటగిరికి 7 శాతం, బీసీ క్యాటగిరికీ28 శాతం రిజర్వేషన్లను గతంలో అమలు చేసారు. జనాభా ప్రతిపతకం మీఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను అమలు చేస్తుండగా బీసీ రిజర్వేషన్లను ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా అమలు చేస్తూ వస్తున్నారు. ప్రస్తుతం ఇదేవిధానాన్ని అమలు చేసేందుకు జిల్లా అధికారులు 2011 జనాభా లెక్కలనేప్రమాణికంగా తీసుకుంటూ అధికారులు కసరత్తులు చేస్తున్నారు. యాదాద్రి జిల్లావ్యాప్తంగా 5,32,218మంది ఓటర్లు ఉండగా అందులో 2,64,567 మంది పురుషులు, 267649 మంది స్త్రీలు ఓటు హక్కు వినియోగించుకొనున్నారు. ఎన్నికల నిర్వహ ణకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేయడంతో పాటుబీసీలవైపు రిజర్వేషన్లను అమలు చేసేం దుకు కసరత్తు జరుగుతుండడంతో ఆశావా దుల ఆశాలు తలకిందులు కనున్నాయి. ఇదిలా ఉంటే బీసీల రిజర్వేషన్ 42 శాతం పెంపుపై నేటి క్యాబినెట్లో స్పష్టతనిస్తే బీసీల సంఖ్య మరింత పెరగ నుంది .ప్రస్తుతం గుండాల మండలంలోని తుర్క లశాపురం, మరిపెడిగ, కుమ్మయిపల్లి, అనంతరం గ్రామాలకు ఎస్సీక్యాటగిరికి రిజర్వేషన్ వర్తించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లాలో 370 4 పోలింగ్ కేంద్రాలు ఉండగా వలిగొండ మండలంలో అత్యధికంగా 330 కేంద్రాలు ఉండగా, అతి తక్కువ మోత్కూరు మండలంలో 88 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

# బాలికల ఎస్సీ హాస్టల్‌లో సోదాలు చేసిన ఏసీబీ అధికారులు

(మొదటి పేజీ తరువాయి..)

చేయడానికి హాస్టల్ కు వచ్చిన సమయంలో సంబంధిత వార్డెన్ అందుబాటులో లేరని వాచ్మెన్ యాదమ్మ మాత్రమే ఉందని హాస్టల్లోని పలు రికార్డులను పరిశీలించగా అడుగడుగునా సంబంధిత వార్డెన్ రాజోలు భాయి నిరక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని వారు తెలిపారు. హాస్టల్ రికార్డులో 40 మంది పేర్లు ఉండగా 9 మంది మాత్రమే హాజరయ్యారని, ఈ విషయంపై వార్డెన్ ను అడగగా పండుగకు వెళ్లారని అస్పష్టమైన సమాధానం ఇచ్చారని అన్నారు. హాస్టల్ ఆవరణలో ఉన్న బాత్రూం లు పూర్తిగా అపరిశుభ్రంగా ఉన్నాయని, కనీసం లోపలి నుండి బోల్టులు కూడా లేవని ఆయన అసహనం వ్యక్తం చేశారు. అలాగే రీడింగ్ రూములు బెడ్ రూములు అపరిశుభ్రంగా ఉన్నాయని, విద్యార్థులకు భోజనం అందించడంలో మెనూ కనీసం పాటించడం లేదని, ఈరోజు మైసూర్ బోండాలను కడాయిలో చేయకుండా స్టీల్ బేసిన్లో చేస్తుండడం తమకు కనిపించిందని, ఈ విషయంపై సిబ్బందిని వార్డెనును అడగగా అర్థం లేని సమాధానాలను ఇచ్చారని వారు అన్నారు. ఇలా వంటలు చేయడం ద్వారా ద్వారా విద్యార్థులు జబ్బులకు గురికావాల్సి వస్తుందని, హాస్టల్ కు వచ్చే దారి పూర్తిగా బురదమయం గా మారి విద్యార్థినిలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు చెప్పారు .ఈ విషయాలన్నిటిని తాను సంబంధిత ఉన్నతాధికారులకు నివేదించినునట్లు డి.ఎస్.పి తెలిపారు .ఈ తనిఖీల్లో ఫుడ్ ఇన్స్పెక్టర్ నిమ్మల శివశంకర్, తూనికలు కొలతల అధికారి వల్లపు శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ నంద్యాల ప్రదీప్ రెడ్డి, ఆడిటర్ పెరికె ప్రసన్నకుమార్ వారి సిబ్బంది పాల్గొన్నారు

# ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

## - గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమావేశం

కొత్తగూడెం, ఆగస్టు 29 – ప్రభాతవార్త:




రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల దృశ్య ముసాయిదా ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి కలెక్టర్ ఓటరు జాబితా తయారీ, ప్రచురణ, పోలింగ్ స్టేషన్ల వద్ద జాబితా ప్రచురణ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీల్లో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 471 పంచాయతీలలో మొత్తం 6,69,024 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 3,25,033, మహిళలు 3,43,967 మంది కాగా 24 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. 4168 వార్డులకు గాను 4242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈనెల 30వ తేదీ వరకు మండల స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఆగస్టు 30 సాయంత్రం లోపు ఓటర్ల జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా మండల కార్యాలయాల్లో తెలియజేయాలని ఆయన తెలిపారు. అభ్యంతరాల సవరణ అనంతరం సెప్టెంబర్ రెండున తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇది ఓటర్ల జాబితా వార్డుల ప్రకారం ప్రదర్శించబడతాయని ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగ్ కేంద్రాలలో కల్పించవలసిన మౌలిక వసతులు లేదా సమస్యల పరిష్కారాలను తమ దృష్టికి తేవడం ద్వారా అన్ని సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యావందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మీ, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్, బాల ప్రసాద్, భారతీయ రాష్ట్ర సమితి రేగా కాంతారావు, సిపిఐ ఎస్ శ్రీనివాస్, సిపిఎం ఏ సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ నరేందర్, నోముల బాలు, ఆమ్ ఆద్మీ పార్టీ ఏ రాంబాబు పాల్గొన్నారు.

# డబ్బులు దొంగిలించిన ఐదుగురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు



ప్రభాతవార్త నకిరేకల్ ఆగష్టు29

నకిరేకల్ పట్టణంలో ఈరోజు మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాల సమయంలో ఫిర్యాదు ఆగు యాదా నాగరాజు తండ్రి సత్తయ్య గ్రామం నడిగూడెం మండలం నకిరేకల్ అను నతడు నకరేకల్ లోని నల్గొండ జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు నందు గోల్డ్ లోన్ క్లియర్ చేయడానికి మూడు లక్షల రూపాయలు నగదును కవర్లో పెట్టుకొని బ్యాంకు వచ్చి ఒక చేతిలో కవర్ పట్టుకొని మరొక చేతితో రాస్తుండగా, గుర్తు తెలియని నలుగురు మహిళలు బ్యాంకు లోపల వచ్చి ఫిర్యాదుదారునీ యొక్క దృష్టి మళ్లించి, వెనకాల నుండి అతని చేతిలోని కవర్లు బ్లేడుతో కట్ చేసి అందులో ఉన్న డబ్బ 2,50,000 దొంగిలించుకుని పోయి కేసు విషయమై నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పహార్ సూచనల మేరకు నల్గొండ డిఎస్పి శివరామిరెడ్డి పర్యవేక్షణలో నకిరేకల్ ఇన్స్పెక్టర్ ఎన్ ,వెంకటేష్, ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, యుక్తంగా వేరు వేరు తనిఖీలు నిర్వహించడం జరిగింది, ప్రత్యేక బృందాలు నిర్వహించిన వాహన తనిఖీలు భాగంగా 28/8/ 2025 రాత్రి నకిరేకల్ శివారులోని ఎన్హెచ్65 రోడ్ లో గల నగేష్ హోటల్ యందు, వాహనాలను తనిఖీ చేస్తుం డగా రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఒక లగ్జరీ కారులో ఏడుగురు వ్యక్తులు రాగా వారిని ఆపి విచారించిగా ఒకరికి ఒకరు పొంతన లేకుండా సమాధానాలు చెప్పడంతో అనుమానం వచ్చి వారిని విచారించగా వారు, 25/ 8/ 2025 రోజున మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాల సమయం లోఒక ఎర్టిగా కారులో ఏడుగురు వ్యక్తులు రాగా వారిని ఆపి విచారించిన ఒకరికి ఒకరు పొంతన లేకుండా సమాధానం చెప్పడంతో అనుమానం వచ్చి వారిని విచారించగా వారు 25/ 8/25 రోజులన మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నకరేకల్ లోని నలగొండ జిల్లా కోపరేటివ్ బ్యాంక్ వద్ద ఎర్టిగా కారు నెంబర్ ఏపీ, జీరో, ఫైవ్,సి,జెడ్ 28 60 లో వచ్చి ఏ.వన్ పురుష రెడ్డి నాగ భర్త లేటు సత్యనారాయణ , ఏ2.పట్నాల పోలమ్మ భర్త ప్రసాద్, ఏ,3.పరుపు రెడ్డి చాందిని, ఏ ఏ,4,ర్ ఎరసాని సంధ్య భర్త గోవింద ఒక బాలిక, మాదా నాగరాజు యొక్క దృష్టి మళ్లించి వెనకాల నుండి అతని చేతిలోని కవర్లు కట్ చేసి అందులో ఉన్న డబ్బులు రెండు లక్షల 50 వేలు డబ్బులు ఎత్తుకపోయి, తర్వాత వారందరూ కారులో విజయ వాడకు వెళ్లి ఆ రాత్రి కనకదుర్గా మాత గుడిలో పడుకొని మరో మరుసనాడు విజయవాడలో ఉండి మరుసటి రోజున కోదాడకు వచ్చి అక్కడ బస్టాండ్ లో పడుకున్నారు వారు మళ్ళీ ఎక్కడైనా దొంగతనం చేయాలను కుని కోదాడలో రెండు రోజులు ఉండి అక్కడ బ్యాంకులో మరియు పాస్ ల వద్దకు వెళ్లగా చెప్పడం వేలు పడలేదు ఇక్కడ అయితే సరిగా వీలుపడలేదు, అనుకొని చిట్యాల చౌటుప్పల్ ఏరియాలో దొంగతనం చేయాలను కుని అక్కడ ఉండే నిన్న రాత్రి 8 గంటలకు సమయంలో పోదాం అనుకోని వస్తుండగా రాత్రి అందాల పది గంటల సమయంలో నకరేకల్ వచ్చినరికి పోలీసులు పట్టుబడి చేసినారు, వారు చేసిన దొంగతనం ఒప్పుకున్నారు, నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి, పర్యవేక్షణలో ఇట్టి దృష్టి మళ్లించి చేసిన దొంగతనం చేస్తూ చేదించిన నేరస్థులు పట్టుబడి చేసి పోలీసులు అధికారులు ఆయన నకిరేకల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, ఎస్ఐలు బి.లచ్చిరెడ్డి, జి కృష్ణ చారి, సిబ్బంది, వెంకటేశ్వర్లు, ఎం శ్రీనివాస్, శ్రీకాంత్, సురేష్, జనార్ధన్, మధుకర్, జయలక్ష్మి లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ అభినందించారు.

# నిద్రించే చోటు కోసమే దారుణ హత్య ..

నల్లగొండలో జరిగిన హత్యకేసులో ట్విస్ట్ ..
24 గంటలలో హత్య కేసును చేదించిన పోలీసులు ..
వివరాలు వెల్లడించి నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి



**నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 29 :** ఎటువంటి పరిచయం లేని వ్యక్తిని, నిద్రించే చోటు కోసం రాళ్లతో కొట్టి ఓ దుండగుడు దారుణంగా హతమార్చాడు. గురువారం తెల్లవారుజామున వెలుగులోకి వచ్చిన ఈ ఘటనలో 24 గంటల్లోనే నల్లగొండ వన్ టౌన్ పోలీసులు నిందితుడిని పట్టుకుని కటకటాల వెనక్కి పంపించారు. నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో డీఎస్పీ కొలను శివరాంరెడ్డి శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. నల్లగొండ పట్టణంలో ఈ నెల 28న ఉదయం 6 గంటల సమయంలో స్థానికుల సమాచారం మేరకు, ప్రతీక్ రెడ్డి జూనియర్ కాలేజ్ పక్కన ఉన్న అన్నపూర్ణ క్యాంటీన్ వద్ద నాంపల్లి మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన చింతకింది రమేష్ (40) అనే వ్యక్తి బండరాయితో కొట్టి హత్య చేయబడ్డాడు. మృతుడు రమేష్ బావ వెంకటయ్య ఫిర్యాదు మేరకు నల్గొండ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మూడు బృందాలుగా ఏర్పడి, క్లూస్ టీం సిబ్బంది సాయంతో నేర స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ లభించిన సమాచారం, ఆధారాలతో, చుట్టు పక్కల ఉన్న సీసీటీవీ ఫుటేజ్ లతో నేరస్తుడిని గుర్తించారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం 6 గంటలకు రెహమాన్ బాగ్‌లోని ధమాకా బజార్ దగ్గర నిద్రిస్తున్న నిందితుని వన్ టౌన్ పోలీస్ సిబ్బంది పట్టుకుని విచారించగా, తాను చేసిన నేరం ఒప్పుకున్నాడు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన షేక్ సిరాజ్ నెల రోజుల క్రితం ఇతనికి తెలిసిన నల్లగొండకు చెందిన హుస్సేన్ అనే వ్యక్తి దగ్గర లారీ క్లీనర్గా పని చేస్తున్నాడు. ఒక రోజు లోడ్ తీస్కొని నల్గొండ నుంచి పోతున్న సమయంలో డ్రైవర్ తో గొడవ పడగా, డ్రైవర్ షేక్ సిరాజ్ ను లారీ నుండి దింపేసి వెళ్ళిపోయాడు. అప్పటి నుండి నల్గొండ పట్టణంలో ఉంటూ, అన్నపూర్ణ క్యాంటీన్ రూ.5 భోజనం చేస్తూ, చుట్టుపక్కల అడుక్కుంటూ క్యాంటీన్ వద్దే పడుకుంటున్నాడు. ఇదే క్రమంలో ఈనెల 27న రాత్రి 10 గంటల సమయంలో ఇతను పడుకునే స్థలంలో ఇతని పట్టాతో నిద్రిస్తున్న చింతకింది రమేష్‌ని, తను రోజు నిద్రించే ప్లేస్‌లో ఎందుకు పడుకున్నావని అడగగా, మృతుడు రమేష్ తాగిన మైకంలో ఈ ప్లేస్ నీ అయ్యదా? నువ్వు ఎవడివి నన్ను అడిగేది అంటూ గొడవకు దిగి చేతితో కొట్టి గొంతు పట్టుకొని చంపుతా అని నెట్టేసి బెదిరించగా, అక్కడి నుండి వెళ్ళిపోయాడు. దీంతో తను రెగ్యులర్‌గా పడుకునే స్థలంలో పడుకుని, తననే తిట్టి, కొట్టి నందుకు అవమానంగా భావించి కక్ష్య పెంచుకొని ఎలాగైనా అతనిని ఏదో ఒకటి చేయాలని నిర్ణయించు కున్నా డన్నారు, ఒక గంట తర్వాత మృతుడి వద్దకు వచ్చి, నిద్రిస్తున్నది గమనించి పక్కనే ఉన్న మొన దేలిన ఒక గ్రానైట్ రాయిని తీస్కొని రెండు చేతులతో మృతుడి తలపై బలంగా కొట్టి రాయిని దొరకకుండా కాలేజీ గోడ వెనక విసిరేసి అక్కడ నుండి పారిపోయాడని తెలిపారు. చర్మాలు నిందితుడు నేరం ఒప్పుకున్నాడనీ, అతడు నేరానికి ఉపయోగించిన బండ రాయిని స్వాధీనం చేసుకొని కోర్టు ముందు హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారని డీఎస్పీ శివరాంరెడ్డి చెప్పారు. ఈ కేసుపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పందించి సీరియస్‌గా తీసుకొని డిఎస్పీ కె. శివరాం రెడ్డి ఆధ్వర్యంలో వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో కేవలం 24 గంటల లోపు చేదించి, అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన నల్గొండ డిఎస్పీ కొలను శివరాం రెడ్డి, వన్ టౌన్ సిఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్సైలు జూకూరు సైదులు, సతీష్, వెంకట్ నారాయణ, ఏఎస్ఐ వెంకట్ యాదవ్, సిబ్బంది రబ్బాని, షకీల్, శ్రీకాంత్, శంకర్, జానకి రాములు, సైదులును ఎస్పీ అభినందించారు.

# గణేష్ మండపం వద్ద విద్యుత్ షాక్ తో బాలుడు మృతి





*హాలియా, ప్రభాతవార్త, ఆగష్టు 29:*

గణేష్ మండపం వద్ద విద్యుత్ షాక్ తో దండే మణికంఠ (11) అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం హాలియా మున్సిపాలిటీ అనుముల కె.వి కాలనీ గణేష్ మండపం వద్ద చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మణికంఠ అనే బాలుడు గణేష్ మండపం వద్ద యాంప్లి ఫైర్ లో పాటలు పెట్టే క్రమంలో విద్యుత్ వైర్ విద్యుత్ షాకుకు గురై మృతి చెందినట్లు తెలిపారు. సంఘటనా స్థలాన్ని హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎస్సై సాయి ప్రశాంతులు పరిశీలించి మండపంలో విద్యుత్ పనులను ఎలక్ట్రిషన్తో మాత్రమే చేయించాలని, తెగిన, బహిర్గత వైర్లను వాడకూడదని, పిల్లలను విద్యుత్ పరికరాల వద్దకు రానివ్వకూడదని సూచించారు.

# నేరాలు-దారుణాలు

## ప్రధాన నిందితుడు జషిముద్దీన్ ను అరెస్ట్ .

సుమారు 25 లక్షల విలువగల 25 తులాల ఆభరణాలు,
నగదు రూ.4,84,500/ స్వాదినం.
ఎస్పి నరసింహ.





**సూర్యాపేట, ఆగస్టు29, ప్రభాత వార్త:** జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అరెస్ట్ వివరాలు కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ. పట్టణం లో సాయి సంతోషి జువెలర్స్ నందు జరిగిన దొంగతనం కేసును సూర్యాపేట జిల్లా పోలీసు అతి ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇప్పటివరకు నలుగురు దొంగలను అరెస్ట్ చేయడం జరిగినది, అని ఎస్పి నరసింహ్మాగతెలిపినారు. మొదట అరెస్ట్ చేసిన ఏ 7 నిందితురాలు యశోద నుండి 14 తులాల బంగారం, 11 వతేదిన వెస్ట్ బెంగాల్ లో అరెస్ట్ చేసిన తి4 నిందితుడు మాలిక్ మొల్ల నుండి సుమారు 55 లక్షల విలువైన 554 (అరకిలో) గ్రాముల బంగారం రూ.87 వేల నగదు, ఖమ్మంలో అరెస్ట్ చేసిన అమర్ బట్ నుండి రూ.5 వేల నగదు, ఇప్పుడు 26 వ తేదిన వెస్ట్ బెంగాల్ లో అరెస్ట్ చేసిన నిందితుడు ఏ 5 జషిముద్దిన్ నుండి 25 లక్షల విలువైన 25 తులాల బంగారం రూ.4.85 లక్షల నగదు రికవరీ చేశాము. పట్టణంలో జులై నెలలో 21వ తారీకు ఆదివారం రాత్రి బంగారం షాపులో బంగారం దొంగతనం జరిగింది 2.5 కేజీల బంగారం, డబ్బులు దొంగతనం జరిగినట్లు షాపు యజమాని ఇచ్చిన ఫిర్యాదుపై సూర్యాపేట 2వ పట్టణ పోలీస్ స్టేషన్ నందు నేరం సంఖ్య 266/2025 ప్రకారం దొంగతనం కేసు నమోదు చేసి ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేయడం జరిగినది. దీనిలో భాగంగా జులై నెల 27వ తేదిన పట్టణంలో అనుమానాస్పదంగా ఉన్న ఖమ్మం పట్టానికి చెందిన 30 సం.రాల ఏ 7 యశోద అనే మహిళను అరెస్టు చేసి 14 తులాల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగినది. యశోద ఒప్పుకోలు ప్రకారం మొత్తం 7 గురు నిందితులు నేరంలో బాగమైనట్లు గుర్తించడం జరిగినది. సాంకేతిక ఆధారాలతో పోలీసు చాకచక్యమైన దర్యాప్తు నిర్వహించి ఇతర రాష్ట్రాల్లో సమాచార వనరులను ఏర్పాటు చేసుకుని ఈ కేసులో నింధితులైన ఏ4 మాలిక్ మొల్ల ను ఈనెల 11 వ తేదీన వెస్ట్ బెంగాల్ నంధు అరెస్ట్ చేసి 554 గ్రాముల భంగారం రూ,, 87 వేల నగదు స్వాదినం చేసుకొని రిమాండ్ కు తరలించడం జరిగినది, అలాగే 16 వతేదీన ఏ 6 నిందితుడు అమర్ భట్ ను ఖమ్మం పట్టణంలో అదుపులోకి తీసుకుని రూ.5 వెలు నగదు సీజ్ చేయడం జరిగినది రిమాండ్ కు పంపడం జరిగినది. సాంకేతిక ఆధారాలు, నమ్మదగిన సమాచారంతో మరో నింధుతుడైన వెస్ట్ బెంగాల్, మల్దా జిల్లా కు చెందిన ఏ 5 జషిముద్దీన్ వయసు 33 సంవత్సరాలు అనే వ్యక్తిని తేదీ 26082025 రోజున మాల్డా జిల్లా, రత్వా పోలీస్ స్టేషన్ పరిధి, ఒకేరా చాంద్‌పరా మండలం అందారు గ్రామం నంధు ఆధుపులోకి తీసుకుని అరెస్ట్ చేయడం జరిగినది. ఏ5 జషిముద్దీన్ నుండి రూ. 25 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, రూ.4,84,500/ నగదు స్వాదినం చేసుకోవడం జరిగినది. వెస్ట్ బెంగాల్ చాచల్ కోర్టులో న్యాయమూర్తి వద్ద ప్రవేశపెట్టి 7 రోజుల పోలీసు కస్టడీకి అనుమతి తీసుకుని నిందితుల రాష్ట్రాల బదిలీ (ట్రాన్సిట్) నిభందనల ప్రకారం, శుక్రవారం, సూర్యాపేట కు తీసుకుని రావడం జరిగినది. ఏ5 జషిముద్దీన్ ఒప్పుకోలు ప్రకారం వివరాలు నమోదు చేసి ఈరోజు కోర్టు నందు హాజరుపరిచి, రిమాండ్ కు పంపడం జరిగినది.తదుపరి నిందితుల కోసం పోలీసు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి, త్వరలో నిందితులను పట్టుకుని సొత్తు రికవరీ చేస్తాము. ఏ5 జషిముద్దీన్ పై గూర్గం పోలీస్ స్టేషన్ నంధు దొంగతనం కేసు ఉన్నట్లు తెలిపారు.ఈ కేసులో బాగా పని చేసిన సూర్యపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, దిదిళీ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, సిసిఎస్ హరికృష్ణ, పెనపహాడ్ ఎస్సై గోపికృష్ణ, పట్టణ ఎస్సై శివ తేజ, కోర్ రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ కర్ణాకర్, శ్రీరాములు, కృష్ణ, శ్రీనివాస్, పాలకీడు సైదులు, ఆనంద్, మల్లేష్, సతీష్, శివ కృష్ణ, టెక్నికల్ టీం సుధాకర్, సుమర్, సైబర్ సెక్యూరిటీ టీం సైదులు, మహేష్, పట్టణ పోలీసు సిబ్బందీని లను రివార్డ్ తో అభినందించారు.

# పౌరులంతా యూనిఫామ్ లేని పోలీసు లే: ఎస్పీ నరసింహ




సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

కోదాడ, ఆగస్టు 29, ప్రభాతవార్త :

రౌడీషీటర్లు గంజాయి సేవించేవారు అమ్మక రవాణా దారులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే ప్రతి ఒక్కరు తమ పాత అలవాట్లను మానుకొని సత్ప్రవర్తనతో ఆదర్శంగా జీవించాలని జిల్లాఎస్పీ నరసింహ హితవు పలికారు. బుధవారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో యువతకు నిర్వహించిన కౌన్సిలింగ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువత తాత్కాలిక ఆనందం కోసం చెడు అలవాట్లకు లోనై కుటుంబ సభ్యులను ఇబ్బంది పెడుతూ తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. తెలిసి తెలియక చేసిన తప్పులను సరిదిద్దేందుకు తామిచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెండోసారి నేరం చేస్తే అనివార్యంగా పీడీయాక్ట్ వర్తింప చేస్తామని హెచ్చరించారు. సమాజ శాంతి భద్రత పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. మాదక ద్రవ్యాలకు అలవాటై భార్యా పిల్లలను వదిలివేస్తే వారి బతుకులు ఎలా ఉంటాయో అవగతం చేసుకొని మంచి పౌరులుగా మారాలని ఉదాహరణలతో వివరించారు. ఇటీవల సైబర్ నేరాలు పెరుగుతున్నాయని ఆధార్‌కార్డు నెంబర్‌గాని బ్యాంక్‌ఎకౌంట్ నెంబర్ గాని ఇతర వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికి వెల్లడించవద్దన్నారు. రాత్రికి రాత్రే లక్షలు రూపాయలు సంపాదించుకోవచ్చని ఆన్లైన్ లో వ్యాపారం చేసి ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలను ఆయన వివరిస్తూ వాటికి దూరంగా ఉండాలన్నారు. లక్కీ డ్రా లాంటి మోసాల పట్ల అప్రమత్తగా ఉండాలన్నారు.. ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీసేనన, అపరిచిత వ్యక్తులు తారసపడితే ఆసమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలన్నారు. వినాయక చవితి, దసరా, దీపావళితోపాటు పాటు అన్ని మతాలకు చెందిన పండుగలను వివాదాలకు తావు లేకుండా పరస్పర గౌరవంతో జరుపుకోవాలని సూచించారు. అవగాహన సదస్సు కు అధ్యక్షత వహించిన కోదాడ డి.ఎస్.పి శ్రీధర్‌రెడ్డి, భవిష్యత్తులో నేరాలు చేయమని, మంచి ప్రవర్తన కలిగి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. అవగాహన సదస్సులో సిఐలు చరమందరాజు ప్రతాప లింగం, శివ శంకర్ నాయక్, ఎస్ఐలు పాల్గొన్నారు.




## బాధితుడికి ఆర్థిక సహాయం

నడిగూడెం, ఆగస్టు 29, ప్రభాతవార్త:



మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన వారణాసి అంజయ్య పూరి గుడిసె విద్యుత్ ఘాతానికి దగ్ధమైంది. దీంతో నడిగూడెం తాసిల్దార్ రామకృష్ణారెడ్డి, నడిగూడెం మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకట్ రెడ్డిలు 5000 రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర వస్తువులు శుక్రవారం బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి రాంబాబు, డీలర్ల సంఘం నడిగూడెం మండల అధ్యక్షులు వరికల రమేష్, ఉపాధ్యక్షులు పప్పుల లక్ష్మీ నరసయ్య, ఉపేందర్, వాసు ,కిరణ్, ధనయ్య, సామేలు ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా,తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

అనంతగిరి ఆగష్టు 29 ప్రభాతవార్త:



మండలపరిధిలోని శాంతినగర్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా, తెలుగుభాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులు, ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలువేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం పురుషోత్తమరావు మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యం, ప్రశస్థి, తెలుగు సాహిత్యాన్ని వ్యవహారిక భాషలో రాయడానికి గిడుగు రామ్మూర్తి విశేష కృషి చేసినట్లు కొనియాడారు. అలాగే భారతదేశం తరఫున వరుసగా 3 ఒలింపిక్ క్రీడల్లో బంగారు పతకాలు సాధించి పెట్టి, భారత హాకీ స్వర్ణ యుగానికి ధ్యాన్ చంద్ నాంది పలికారన్నారు. మహనీయుల కృషి, పట్టుదలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులంతా ధ్యాన్ చంద్‌ని ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో తద్వారా జీవితంలో ఉన్నత స్థాయిని చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు జయ, వాహిని, మాధవి, శ్రీధర్, గురుస్వామి, గోవింద్ రెడ్డి, హర్షవర్ధన్, శ్రీనివాస్, రవి, లింగయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ

నడిగూడెం, ఆగస్టు 29, ప్రభాతవార్త:



మండలంలోని రామాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక (హెచ్ డబ్ల్యు) పాఠశాలకు ఆరువేల విలువ గల మైక్‌సెట్ ను అదే గ్రామానికి చెందిన గుజ్జ స్వప్న, పిచ్చయ్య దంపతులు శుక్రవారం బహుకరించారు. స్వప్న ప్రైమరీ విద్యాభ్యాసం ప్రాథమిక పాఠశాలలో చదువుకొని ప్రస్తుతం హైదరాబాదులో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సొంత గ్రామంలోని పాఠశాల పట్ల అభిమానం తో ఈ మైక్ సెట్ ను బహుమతిగా ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. విద్యార్థులందరూ క్రమశిక్షణ తో పాటు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. మున్ముందు పాఠశాల విద్యార్థులకు కావాల్సిన సామాగ్రి అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపయ్య, ఉపాధ్యాయుడు ఏడుకొండలు స్వప్న, పిచ్చయ్యలను అభినందించి సన్మానించారు.

## దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

నడిగూడెం, ఆగస్టు 29, ప్రభాతవార్త:



దళితులపై దాడి చేసిన వ్యక్తులపై వెంటనే కేసు నమోదు చేయాలని మాల మహానాడు కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు గుజ్జా అంజి డిమాండ్ చేశారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాలమహానాడు నాయకులతో కలసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని చెన్నకేశవపురం గ్రామంలో దళిత కులానికి చెందిన గొబ్బి నరేష్ పై కొంతమంది వ్యక్తులు దాడి చేసి గాయపరిచారని ,దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకేసు నమోదు చేసి శిక్షించాలని కోరారు. దళితులపై దాడి చేసిన వారిపై కేసులు పెట్టకుండా నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమం చేపడతామని తెలిపారు. సమావేశంలో మాల మహానాడు నాయకు లు, దారా జేజబాబు, దారా చంద్రయ్య, బిరుదుగడ్డ విజయ్ బాబు, ధారా నాగేశ్వరరావు, దారా శీను, గొబ్బి చంద్రమ్మ, గొబ్బి వెంకన్న, మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 31న జరిగే బీసీల యుద్ధభేరి సభను జయప్రదం చేయాలి

బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పొనుగోటి రంగా

మునగాల ఆగస్టు 29 ప్రభాతవార్త:



31న జరిగే బిసి యుద్ధభేరి సభను జయప్రదం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్య క్షుడు పొనుగోటి రంగా కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 31న రవీంద్రభారతిలో బీసీల యుద్ధభేరి సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనపార్టీ పరంగా బీసీలకు 42 శాతం టికెట్లు ఇస్తామంటే ఒప్పుకునేది లేదని, రాజ్యాంగ హక్కు ప్రకారం చట్టపరమైన హక్కుగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఆయన అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి బీసీరిజర్వేషన్లు పెంచే విషయంలో ఘర్షణ వైఖరి అవలంబించకుండా సాధించే మార్గాలు పరిశీలించాలని సూచించారు. అఖిల పక్ష సమావేశాలు, బీసీ సంఘాలసమావేశాలు, న్యాయ నిపుణులు, అడ్వకేట్లతో సమావేశాలు జరిపి పరిష్కారమార్గాలు సాధించాలని కోరారు. బీసీల యుద్ధభేరికి వివిధ బీసీసంఘాల నాయకులు, బిసిఉద్యమకారులు, మేధావులు, విద్యార్థి సంఘాలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోలోజు మహేష్ చారి, కోదాడ నియోజకవర్గం బీసీ యువజన సంఘం అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు వీరయ్య, మహేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా దొరక్క రైతులకు తప్పని తిప్పలు

మునగాల, ఆగస్టు 29 ,ప్రభాతవార్త :



యూరియా దొరక్క రైతులు తప్పని తిప్పలు ఎదుర్కొంటున్న సంఘటన మునగాల మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే మునగాల మండలంలో నాలుగు సొసైటీలు ఆర్ ప్రైవేట్ షాపులు ఉన్నప్పటికీ యూరియా కొరత వేధించడంతో యూరియా కొరకు బారులు తీరాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ సొసైటీలకు ప్రైవేట్ షాపులకు సప్లై అందపోవడంతో రైతాంగానికి సరైన సమయంలో యూరియా అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు వపోతున్నారు. వ్యవసాయ పనులు ఒత్తిళ్ల ఈ ఇబ్బందులు ఎదుర్కోవటంతో వ్యవసాయం ముందుకు పోవడం లేదని నిరాశను వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు యూరియా కొరత తీర్చడంలో వెనక అడుగు వేయడంతో వచ్చిన అరకురా యూరియా కాస్త పోలీస్ పహారా మధ్య ఇవ్వాల్సిన పరిస్థితి దాపరించింది. దీంతో సొసైటీ సిబ్బందికి ప్రైవేట్ వ్యాపారులకు తలనొప్పిగా మారింది. ఇప్పటికైనా మండల వ్యవసాయ అధికారులు మండల సాగు ప్రతిపాదికన యూరియా అందించే విధంగా చర్యలు చేపట్టాలని పలు రైతులు కోరుతున్నారు.

## యూరియా కోసం రైతుల ఆందోళన

నడిగూడెం, ఆగస్టు 29, ప్రభాతవార్త:

మండలంలోని తెల్లబెల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలో రైతులకు యూరియా అందజేస్తున్నారు. సరిపడా అందించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రైతులు ఆందోళనకు దిగారు. అధికారులతో కొంతసేపు వాదించారు. ఒక్కొక్క రైతుకు ఒక బస్తా యూరియా ఇస్తే ఏ మూలకు సరిపోతుందని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కనీసం ఐదు బస్తాల యూరియా ఇవ్వకపోతే పొలాలకు ఇబ్బంది కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతసేపు రైతులకు అధికారులకు మధ్య వాదోపవాదాలు జరగడంతో యూరియా పంపిణీ నిలిపివేశారు. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి రైతులకు నచ్చ చెప్పారు. ఆ తర్వాత రైతులకు ఒక్కొక్క బస్తా యూరియా అందజేశారు. ఉన్న స్టాక్ ప్రకారం అందిస్తామని తిరిగి యూరియా వచ్చిన తర్వాత మరల పంపిణీ చేస్తామని అధికారులు రైతులకు హామీ ఇచ్చారు .

## మండలంలోని సమస్యలను పరిష్కరించాలి

**తుర్కపల్లి, ఆగస్టు 29 ,ప్రభాతవార్త:**



మండలంలోని సమస్యలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు .శుక్రవారం సిపిఎం తుర్కపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసిల్దార్ దేశ నాయక్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండాపురం గ్రామంలో 2003 సంవత్సరంలో 27 మందికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంటి పట్టా సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందని, నేటికీ లబ్ధిదారులకు స్థలం కేటాయించలేదని వెంటనే లేఅవుట్ చేసి లబ్ధిదారులకు స్థలాలు కేటాయించాలని, ఇందిరమ్మ పథకం ద్వారా ఇంటి నిర్మాణం చేపట్టాలని ములకలపల్లి గ్రామంలో మెయిన్ రోడ్డు నుండి గొల్లగూడెం వరకు బిటి రోడ్డు మంజూరి మూడు సంవత్సరాల అవుతుందని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల నేటికి పనులు పూర్తి కావడంలేదని రోడ్డు నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, తలారి మాతయ్య, వెంకటేశం, సిల్వర్ పెంటయ్య ఆవుల కలమ్మ, బర్ల కృష్ణ ,రావుల రాజు ,ముత్యాల కరుణాకర్, ముత్యాల రాజు, పోచమ్మ ,లక్ష్మీ మాధవి ,సుశీల ,లావణ్య పాల్గొన్నారు.

## మహాసభను విజయవంతం చేయాలి

**నడిగూడెం, ఆగస్టు 29, ప్రభాతవార్త:**



వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, బీడీ, గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 31న కోదాడలో జరిగే నియోజకవర్గస్థాయి సన్నాహక మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ ఎంఆర్పిఎస్,ఎంఎస్ పి ఆధ్వర్యంలో శుక్రవారం రత్నవరం గ్రామంలో ప్రచారం నిర్వహించారు.పూర్తి అంగవైకల్యం ఉన్నవారికి 15 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని నాయకులు కోరారు.అదేవిధంగా వృద్ధులు, వితంతువులుగీత,బీడీ కార్మికులకు 4000 రూపాయలు నెలకు పెన్షన్ ఇవ్వాలని కోరారు.పెన్షన్ దారుల సమస్యల పరిష్కారానికి ఏ మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మిట్టగనుపుల మోష,బచ్చలకూరి వెంకటేశ్వర్లు,సురేష్,సైదులు,రాజు,శ్రీను,వెంకన్న,సాల్మన్,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**బోలగాని జయరాములు**

**మోటకొండూర్, ఆగస్టు 29 , ప్రభాతవార్త:**



మోటకొండూర్ మండలంలో ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పత్తి,వరి పంటల వల్ల రైతులు నష్టపోయారని, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని సిపిఐ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోలగాని జయరాములు అన్నారు.ఆయన శుక్రవారం సబ్‌రిజిస్టర్ తాసిల్దార్ నాగ దివ్య కు పలు డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జయరాములు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు పంట పొలాల్లోకి వెళ్లి పంటలు పరిశీలించి పంటలను అంచనా వేసి నష్టపోయిన రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు పూర్తిగా వర్షం వల్ల నీట మునిగి దెబ్బతిన్నాయని ఎకరాకు పదిహేను వేల రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మండలంలోని సికిందర్ నగర్, కాటేపల్లి, ఆరెగూడెం,తదితర గ్రామాలలో రహదారులలో వాగుల పై బ్రిడ్జిలు ఎత్తు తక్కువగా ఉండటం వల్ల వర్షం పడినప్పుడల్లా రైతులు, ప్రజలు, ప్రయాణికులు, ఎక్కడి వారు అక్కడే ఉండాల్సి వస్తుందని వరద ఎక్కువ రావడం తో బ్రిడ్జిలు దాటలేకపోతున్నారని వెంటనే బ్రిడ్జిలను ఎత్తు పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లూరి ఆంజనేయులు, వడ్డబోయిన మహేందర్, చిన్నబత్తిని రోమన్, కొల్లూరి సుధాకర్, వంగపల్లి సా యిలు, కొల్లూరి రమేష్ ,కొల్లూరి నగేష్, కొల్లూరి శ్రీహరి,మొగిలిపాక నరసింహ,మామి డాల కనకయ్య, సిహెచ్ ట్రైసన్,బంధనాదం ప్రసాద్, సునీల్, భాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ నాయకుడు కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి

**యాదగిరిగుట్ట, ఆగస్టు 29 ,ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి,మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సమావేశం ఈరోజు యాదగిరిగుట్ట పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు,హాజరై చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్బంగా మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ నాయకుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అని సుధాకర్ రెడ్డి, రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యులుగా ఎన్నికై దేశ ప్రజల కోసం పార్లమెంట్లో అనేక సమస్యలను వెలికి తీశారని అని ముఖ్యంగా రెండూవేల ఇరవై నాలుగు లో యూపీఏ ప్రభుత్వంలో కార్మిక స్టాండింగ్ కమిషన్ చైర్మన్ గా ఉండి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని పార్లమెంటులో తెలియజేసి మహాత్మాగాంధీ జాతీయఉపాధి పని పథకాన్ని తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించారని అలాగే ఇరవై ఒక సంవత్సరాలు నుండి ఓటు హక్కు పద్దెనమిది సంవత్సర కల్పించాలని చట్టసభలో చట్టం తీసుకు రావడంలో ప్రధాన పాత్ర సుధాకర్‌రెడ్డి ది అని నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా దేశ స్థాయిలో చేనేత కార్మికుల సమస్యల పైన మాట్లాడాలని ముఖ్యంగా ఫ్లోరైడ్ రైతు జిల్లాగా ఇక్కడ పరిస్థితులను పార్లమెంటులో తీసుకుపోయి ఫ్లోరైడ్ కు సమస్యకు పరిష్కారం సూచించడానికి కృషి చేశారని అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని అంతర్జాతీయ దేశ సంబంధాల కోసం కృషి చేశారని అన్నారు. ఆలేరు నియోజకవర్గం లో నాటి త్రాగు నీటి సమస్య పరిష్కారం కోసం గ్రామాలలో ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ లను ఏర్పాటు చేయించి ఒక్క రూపాయికి నీటిని అందించారని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకార్యదర్శిగా అనేక ఉద్యమాలుచేశారని,జాతీయస్థాయి లీడర్ అయినప్పటికీ కార్యకర్తలకు ఏదైనా ఆపదలో,ప్రమాద సంఘటనలు జరిగినప్పుడు స్వయంగా వచ్చి మాట్లాడి కార్యకర్త కష్టాలను తెలుసుకునే గొప్ప నాయకుడు మరణించడం సిపిఐ పార్టీకి కమ్యూనిస్టు పార్టీలకు కార్మిక,కర్షక ప్రజాతంత్రశక్తులకు పేద ప్రజలకు తీరని లోటు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ,పేరబోయిన మహేందర్,సిపిఐ జిల్లా సమితి సభ్యుడు బబ్బూరి శ్రీధర్,సిపిఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు,సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు పేరబోయిన పెంటయ్య,ఆరెపుష్ప,పేరబోయిన బంగారి, మాటూరి మల్లయ్య, నరసమ్మ, గోపగాని రాజు, నాయకులు పాకలపాటి రాజు,కంబాల వెంకటేష్, చందునాయక్,లక్ష్మి,శ్రీను,రాజు,రాములు, తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో రైతులకు అవగాహన కార్యక్రమం

**రాజాపేట ,ఆగస్టు 29, ప్రభాతవార్త:**



రాజాపేట పశు వైద్య, పశుసంవర్ధక శాఖ, రాజపేట గ్రామ మదర్ డైరీ పరస్పర సహకార సంఘం భవనంలో ఫీడ్ బజార్, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడిపోశిక రైతులకు అవగాహన సదస్సు శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎం. చంద్రారెడ్డి మాట్లాడుతూ పాడిపశులు పోషించే రైతులందరూ విరివిగా పశుగ్రాసాలు సాగు చేసుకోవాలని తెలిపారు . అదేవిధంగా పప్పు జాతి పశుగ్రాసాలు సాగు చేయడం వలన పాడి పశువులలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది దానితోపాటు పాలలో వెన్న శాతం పాల ఉత్పత్తి పెరుగుతాయని, అందువలన పాడి రైతు సోదరులందరూ పప్పు జాతి పశుగ్రాసాలు తప్పకుండా సాగు చేయాలని సూచించారు. పప్పు జాతి పశుగ్రాసాలు అనగా దశరథ గడ్డి స్టైల్లో లేసర్న్, మునగ, స్వీట్ పొటాటో వంటి పప్పు జాతి పశుగ్రాసాలు పెంచుకోవాలని చెప్పారు. మూడింట రెండవ వంతు గడ్డి జాతి పశుగ్రాసాలను మూడింట ఒకటవ వంతు పప్పు జాతి పశువులకు పశుగ్రాసాలను పశువులకు అందించాలన్నారు,ఈ విధంగా చేయడం వలన దాన ఖర్చు తగ్గి పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని వివరించారు, ఈ సమావేశంలోమదర్ డైరీ, మేనేజర్, శేఖర్, సంధిళ్ల భాస్కర్, వేణు, కాకళ్ల. ఉపేందర్, జస్వంత్, సట్టు తిరుమలేష్, వేణు, ఉదయ్,పశు వైద్య సిబ్బంది శ్రీకాంత్, సూపర్ వైజర్ రాములు పాడి రైతులు పాల్గొన్నారు.

## వంతెన కోసం బి.ఆర్.ఎస్. ధర్నా చేయడం విడ్డూరం

**ఆరె ప్రశాంత్**


**ఆలేరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:**



కొలనుపాక వాగు వద్ద వంతెన కోసం బి ఆర్ ఎస్ పార్టీ ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని తాజా మాజీ ఎంపీటీసీ అరె ప్రశాంత్ విమర్శించారు. శుక్రవారం విలేకరులతో సమావేశం లో అయన మాట్లాడుతూ. పదేళ్లు గొంగిడి సునీత ఎమ్మెల్యేగా ఉండి హై లెవెల్ వంతెన పూర్తి చేయలేదు..కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలోనే వంతెన నిర్మించలేదని ఆరోపణ చేయడం సిగ్గుచేటు అన్నారు.స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఐలయ్య గెలిచిన నెల రోజుల నుండే హై లెవెల్ వంతల కోసం పట్టుబట్టి మంత్రులను ఒప్పించి 34 కోట్ల రూపాయలను నాలుగు నెలల క్రితం మంజూరు చేయించారు.బి ఆర్ ఎస్ నాయకులు చేసిన ధర్నా వాళ్ల పదేళ్ల బి ఆర్ ఎస్ పాలన ఏ విధంగా ఉందో ప్రజలకు తెలిపేందుకు చేసిన నిరసన లాగా ఉందని ఎద్దేవా చేశారు. పట్టణంలో అండర్పాస్ పనులు గత ఎమ్మెల్యే హడావిడిగా గొంగిడి సునీత మొదలుపెట్టి పూర్తి చేయలేదన్నారు.ప్రస్తుత ఎమ్మెల్యే పట్టుబట్టి అండర్ పాస్ పనులు చేయడం అందుకు నిదర్శనం అన్నారు.ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలు మానుకోవాలని హితువు చెప్పారు.ఈ కార్యక్రమం లో పటేల్ గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు బంద్రు జహంగీర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండపల్లి మహేష్, కర్రే అజయ్ అఖిల్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న చెరువు నీరు


**నడిగూడెం, ఆగస్టు 29, ప్రభాతవార్త:**



మండలంలోని ఈకే పేట గ్రామ చెరువు తూముల ద్వారా నీరు వృధాగా పోతుంది. మండల పరిధిలోని 13 బి కొమరబండ మేజర్ కాల్వకు నీరు చేరుతుంది. దీంతో నీటి సామర్థ్యం అధికమై మేజర్ కాలువకు గండ్లు పడే పరిస్థితి నెలకొంది. సాగర్ ఎడమ కాలువలో కూడా నీటి సామర్థ్యం అధికంగానే ఉంది. మేజర్ కాలువలు కూడా ఎడమ కాలువ నీరు విడుదల చేశారు. అటు చెరువు నీరు ఇటు ఎడమ కాలువ నీరు 13 బి కొమరబండ మేజర్ కాలువలోకి చెరువు నీరు చేరడంతో మేజర్ కాలువకు గండ్లు పడే పరిస్థితి ఏర్పడింది. అధికారులు స్పందించి నీరు వృధా కాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## ఓటర్ నమోదు జాబితాను పరిశీలించిన బిజెపి, బిఆర్ఎస్

**రాజాపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:**



రాజపేట మండల కేంద్రంలోని ఓటరు జాబితాను శుక్రవారం బిజెపి బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన జాబితాను వారు పరిశీలించిన అనంతరం బోగస్ ఓట్లు, మృతి చెందిన వారి ఓట్లు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారి ఓట్లను తొలగిస్తూ కొత్తగా నమోదు చేసుకున్న ఓటర్సు జాబితా సరిగా ఉండేలా అధికారులు పారదర్శకత పాటించాలని కోరారు. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, బిజెపి జిల్లా నాయకులు కుమ్మరి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## రైతులకు యూరియా సకాలంలో అందించాలి

**చింతపల్లి,29ఆగష్టు,ప్రభాతవార్త:**

గ్రామాల్లోని రైతులకు యూరియా సకాలంలోల అందించాలని మునుగోడు మాజీ శాసన సభ్యుడు ఉజ్జిని యాదగిరిరావు ప్రభుత్వాన్ని డిమాండ్




చేశారు.గ్రామల్లో రైతులకు సకాలంలో అందించాలని డిమాండ్‌చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో రైతన్నకు యూరియా దొరకని పరిస్థితి నెలకొందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యల పరిష్కారంలో పూర్తిగా వైఫల్యం చెందాయని మండిపడ్డారు.గ్రామాలలో ప్రస్తుతం వరి,పత్తి సాగుచేసిన రైతన్నకు యూరియా దొరకకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.యూరియా కొరత కారణంగా రైతుల పంటలు దెబ్బతినే పరిస్థితి నెలకొన్నదని ఆరోపించారు.తక్షణమే ప్రభుత్వాలు స్పందించి రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.ఈ కారక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య,ఉజ్జిని అంజల్‌రావు,కొలుకులపల్లి కొండల్, వెంకటయ్య ,శ్రీశైలం,శేఖరాచారి,నరసింహ,రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై ఎంపిడివోకు బిజెపి వినతి

**గట్టుప్పల్,29ఆగష్టు,ప్రభాతవార్త:**

గట్టుప్పల్ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల అధ్యక్షుడు రావుల యల్లప్ప నేతృత్వంలో ఎంపిడివో,ఎమ్మార్వోకు వినతిపత్రాలు అందజేశారు.



కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ మండల కేంద్రంనుండి గ్రామాలకు లింకు రోడ్లువేయాలని,వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదార లను తక్షణమే బాగు చేయాలని కోరారు.పారిశుధ్యంలోపించడంవల్ల దోమలబెడద ఎక్కువై వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని,అధికారులు తగినచర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అదేవిదంగా గ్రామాల్లో వీధికుక్కల సమస్యకు పరిష్కారం,వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శద్ధ పెట్టాలని బిజెపి మండల కమిటి డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో ఓబిసి ఉపాధ్యక్షుడు కంపె దుర్గయ్య,ఉపాధ్యక్షుడు జంపాల సుధాకర్,ఏలె మారయ్య,ప్రధాన కార్యదర్శులు ఇడం రాజు,నాగులగాని శ్రీనివాసులు,రాపోలు మార్కండేయ,పగిళ్ల శ్రీను, కుండే శ్రీశైలం,కార్యదర్శి మాదగాని భిక్షం,ఎంగిలి ప్రవీణ్,మాదగాని రాజు,బొట్ట సైదులు, బోయపల్లి లోగిగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ రథం బహుకరణ

**గట్టుప్పల్,29ఆగష్టు,ప్రభాతవార్త:**

గట్టుప్పల్ మండలం తెరటుపల్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం గౌడ్ తన తాత వీరమల్ల డేగయ్య,నాయనమ్మలు పాపమ్మ,సత్తమ్మల జ్ఞాపకార్థం శుక్రవారం గ్రామానికి వైకుంఠ రథాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాజీ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరమల్ల యాదయ్య, యాదమ్మ,గ్రామ పంచాయతీ సిబ్బంది ,కాంగ్రెస్‌పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం.... ....ప్రమాదాలకు నిలయంగా ట్రాన్స్‌కో అధికారుల విధినిర్వహణలు

**మర్రిగూడ,29ఆగష్టు,ప్రభాతవార్త:**

మండలంలోని జెన్కో,ట్రాన్స్‌కో అధికారుల విధి నిర్వహణలో భాగంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం,ప్రమాదాలకు నిలయంగా మారిన స్తంభాలు కంటికి కనబడుతున్నా చర్యలు తీసుకోవడం ఛోద్యంగామారిందని మర్రిగూడ ప్రజలు ఆగ్రహిస్తున్నారు.గత ప్రభుత్వ విధానంలో కనీసం కొనిన నిముషాలపాటు విద్యుత్ సరఫరాలో



అంతరాయాలు, నిలిపివేతలు ఉండేవికావని రైతులు,వినియోగారులు వాపోతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గత ఒకటిన్నర సంవత్సరాలకుపైగా విద్యుత్ సరఫరా,ప్రమాదాలకు నిలయంగా 132/33, 33/11 ప్రమాదాలుగా మారినప్పటికీ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనేది కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుంది.ముఖ్యంగా సంబంధిత ట్రాన్కో్ అధికారులు,సిబ్బంది నిర్లక్ష్యపు నీడలో విధులునిర్వహిస్తున్నారని వినియోగదారలు ఫిర్యాదు చేస్తున్నారు. ట్రాన్స్‌కో అధికారులు లోపాయకారిగామారి కాంట్రాక్టర్ల చేతుల్లో 33/11 కెవి స్తంభాలు ఇటీవల కురిసిన కొద్దిపాటి వర్షానికే ఒరిగిపోవడం కాంట్రాక్టర్‌ల పనులలో భాగంగా నర్లక్ష్యం పూర్తిస్థాయిలో కనిపిస్తుంది.అంతేకాకుండా 132/33 స్తంభాలకు అల్లికలు ఏరపడిన తీగలు తొలగించడంలోకూడా విధులను ఆమడదూరంలో వదిలేశారు.ఇప్పటికైనా విద్యుత్ సరఫరా అంతరాయాలు,ప్రమాదాలకు నిలయంగా మారిన తీగలను తొలగించి రైతులకు వినియోగదారులకు సేవలందించాలని ట్రాన్స్‌కో,జెన్‌కో అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు.

## గాంధీజీలో వీధికుక్కల నియంత్రణపై అవగాహ కార్యక్రమం

**చండూరు,29ఆగష్టు,ప్రభాతవార్త:**

100రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో వీధికుక్కల నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం చండూరు మున్సిపాలిటీలోగల గాంధీజీ విద్యాసంస్థలయందు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం,స్పెషల్ ఆఫీసర్ డా.నాగమల్లేశ్వరావులు పాల్గొని మాట్లాడుతూ కుక్క కాటునుండి స్వీయ రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.వాటికి దగ్గరగా నడుస్తూ భయపెట్టి రాళ్లు,కర్రలతో దాడిచేస్తే కరవడానికి మీదకు వస్తాయని,చిన్న కుక్క పిల్లలదగ్గరకు వెళితే తల్లికుక్క కరిచే ప్రమాదం ఉందని తెలిపారు.వీధికుక్కల దాడులను నివారించడానికి విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని,వాటిని రెచ్చగొట్టొద్దన్నారు.వీధికుక్కలకు దూరంగా ఉండాలని,వాటికి ఆహారం వేయకూడదని,అవసరమైతే సమీపంలో పెద్దలకు లేదా అధికారులకు తెలియజేయాలని అన్నారు.కుక్క కరిస్తే వెంటనే సబ్బుతో గట్టిగా ఒత్తి కడిగి సమీపంలోగల ఆసుపత్రికి వెళ్లి రేబిస్ వ్యాధినిరోదక టీకా వేయించుకోవాలని తెలిపారు.కుక్క కరిచిన 24గంటలలోపు టీకాను వేయించుకోవాలన్నారు.పాఠశాల విద్యార్థులకు పెంపుడు కుక్కల గురించి అవగాహన లేకపోవడంవల్లే వాటిబారిన పడుతున్నారని,దీనిని నియంత్రించడానికి విద్యార్థులకు కూడా సరైన అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.అందులోభాగంగానే గాంధీజీ పాఠశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డా.కోడి శ్రీనివాసులు,ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ ఎం.అరవిం దరెడ్డి,వార్డు ఆఫీసర్ పూర్ణచందర్‌రావు,పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపల్ భార్గవ్,బిల్ కలెక్టర్ మహేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.










## స్థానిక సమస్యలు పరిష్కరించాలి

**చండూరు,29ఆగష్టు,ప్రభాతవార్త:**

చండూరు,మున్సిపాలిటీ పరిధిలోగల స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతై భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీగా వెళ్లి ఆర్డీవో,ఎమ్మార్వోకి వినతి పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా కోశాధికారి కాసాల జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలో సమస్యలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయని, వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.వివిద గ్రామాలకు లింకురోడ్లులేవని,డ్రైనేజీల సమస్యవల్ల దోమలు అధికంగాఉండి సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వీటితోపాటు మండలంలోని సాగునీటి ప్రాజెక్టులైన శేషిలేటివాగు ఫీడర్ ఛానళ్ల పనులను పునరుద్దరించాలని కోరారు.మున్సిపల్ ఇంచార్జ్ బొడిగె అశోక్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రభుత్వం నిర్మించిన పబ్లిక్ పార్కులకు తాళాలు వేసి



నిరుపయోగంగా ఉంటున్నాయని,వాటిని వెంటనే ప్రజా వినియోగంలోకి తీసుకురావాలని,అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం హామీఇచ్చిన 6గ్యారెంటీలనుఅమలు చేయాలని, లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు,మున్సిపల్ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్,ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం,జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి,భూతరాజు శ్రీహరి,యువమోర్చా రాష్ట్ర నాయకుడు పిన్నింటి నరేందర్‌రెడ్డి,సింగిల్‌విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు,జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, తడకమల్ల శ్రీధర్,రావిరాల శ్రీను,ఇరిగి ఆంజనేయులు,ఏనుగు వెంకట్‌రెడ్డి, వరికుప్పల యాదగిరి,సామ వెంకట్‌రెడ్డి,తిరందాసు శ్రీను,ప్రధాన కార్యదర్శులు పడసనబోయిన శ్రీను,ఆవుల అశోక్ యాదవ్,మండల మున్సిపల్ ఉపాధ్యక్షుడు జెట్టి యాదయ్య,నలపరాజు యాదగిరి,కోమటి ఓంకారం,చెనగాని శేఖర్,పల్లెగొని చంద్రమౌళి, కార్యదర్శులు బోయపల్లి సాయికుమార్,దోటి నవీన్,మండల మున్సిపల్ సీనియర్ నాయకులు నారాక మహేందర్,నందికొండ శ్రీపాల్‌రెడ్డి,బండమీది వెంకన్న,వీరమల్ల రాంశెటి ,పులిజాల రవీందర్,మున్సిపల్ కోశాధికారి మంచుకొండ సాగర్,బూత్ అధ్యక్షులు గురిజాల కృష్ణ,చిట్టిప్రోలు వెంకటేశం,పున్న అరుణోదయ, బోయపల్లి కిరణ్,నలపరాజు సత్తయ్య,నిమ్మల వెంకన్న,పల్లపు స్వామి,తలారి మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## పుల్లెంల గ్రామంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు

**చండూరు రూరల్,29ఆగష్టు,ప్రభాతవార్త:**

తొలిపూజలు అందుకునే వినాయకుడికి నవరాత్రి పూజా కార్యక్రమాల్లో భాగంగా చండూరు మండలంలోగల పుల్లెంల గ్రామంలో గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. వాడవాడలా మండపాలు ఏర్పాటుచేసి లంబోధరుడికి పూజలు నిర్వహిస్తున్నారు.గణేష్ ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ,భక్తి పాటలు,సంస్కృతి కార్యక్రమాలతో గ్రామాలు,పట్టణాలు కోలాహలంగా మారాయి.శుక్రవారం నిర్వహించిన పూజా కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి,బిజెపి జిల్లా నాయకులు నకిరేకంటి లింగస్వామి,కమిటి సభ్యులు ముక్కమలరాజు,మక్కామల సైదులు, నకిరేకంటి రఘు,పాలకూరి జంగయ్య,నకిరేకంటి రాజు,నకిరేకంటి ధనరాజు,రాకేష్,మహేష్, నరేష్,తదితరులు పాల్గొన్నారు.



# చందంపల్లి గ్రామంలో సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### సిపిఐఎం జిల్లా కార్యదర్శి కందాల ప్రమీల

**ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 29** నకిరేకల్ మండల పరిధిలోని చందంపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సి పి ఐ ఎం మండల కమిటీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగినది,ఈ సర్వేలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ ఈ యొక్క గ్రామం అనేక సమస్యలతో కూడుకొని ఉన్నది ముఖ్యంగా నేషనల్ హైవే 69 నుండి గ్రామములకు వెళ్లే బీటీరోడ్డు గుంతల మయంతో అధ్వానంగా ఉన్నది, కనీసం ద్విచక్ర వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఉన్నది, ఈ గ్రామంలో ఉన్న చెరువు సుమారుగా 35 నుండి 40 ఎకరాలతో ఉన్నది ఇట్టి చెరువుకు వర్షపు నీటిపై ఆధారపడి ఉన్నది గ్రామం పక్కనుండి ఎస్ ఎల్ బి సి కెనాల్ వెళ్ళుచున్నది, అన్నారం చెరువు ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ పనులు కొనసాగుతున్నది అట్టి లిఫ్ట్ ద్వారా చెరువులన్నీ నింపాలి మరియు నేషనల్ హైవే 69 పక్క నుండి నకిరేకల్ సర్వీస్ రోడ్డు, నిర్మాణం చేపట్టాలి సర్వీసు రోడ్డు నిర్మాణం జరిగినట్లయితే రోడ్డు ప్రమాదాలు తగ్గును, గొల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో అనేక



సమస్యలు ఉన్నాయి, ఈ గ్రామంలో చిర్రబోయిన భద్రయ్య ఇంటి నుండి కొమ్మన బోయిన రమేష్ ఇంటివారికి డ్రైనేజీ వ్యవస్థ లేక ఇండ్లలో వాడుకున్న మురికి నీరు రోడ్లపైకి వచ్చి గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు, వెంటనే అధికారులు పరిష్కారం చేయాలి అని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, మండల కమిటీ సభ్యులు ఆకుల భాస్కర్, శాఖా కార్యదర్శి పాలడుగు పరమేష్, బెల్లి వెంకన్న పార్టీ సీనియర్ నాయకులు గాదగోని అంజయ్య, యారా లింగయ్య, ఎల్లయ్య పొనుగేటి నాగయ్య, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చెరువుని అభివృద్ధి చేయాలి,

### అధికారులతో రివ్యూలో ఎమ్మెల్యే...



**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 29** నార్కట్పల్లి పెద్ద చెరువుని అన్ని విధాల అభివృద్ధి చేసి ప్రజలకి ఉపయోగపడే విధంగా కృషి చేస్తున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు.శుక్రవారం నకిరేకల్ క్యాంప్ కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కేవలం నార్కెట్పల్లి పెద్ద చెరువుని అభివృద్ధి చేసేందుకు చర్చించారు.చెరువు వెడల్పు పెంచి వాకర్ ట్రాక్ తయారు చేయాలని, లైటింగ్, గార్డెన్, ప్రజలు వాకింగ్ చేసుకునేందుకు ఉపయోగపడే విధంగాసెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.బతుకమ్మ పండక్కి కట్టమైసమ్మ దేవాలయం ఇరువైపులా ఘాట్ ఏర్పాటు చేసి బతుకమ్మలను చెరువులు వేసేందుకు ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయాలని,చెరువు వద్దకు వెళ్లేందుకు ప్రజలకి రోడ్డు మార్గం సులువుగా ఉండే విధంగా రోడ్డు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.బతుకమ్మ పండగ వరకు చెరువు వైశాల్యం పెంచి ప్రజలు అక్కడే బతుకమ్మ సమర్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని ప్రత్యేకంగా సూచించారు. కార్యక్రమంలోఅధికారులు, డి ఈ తదితరులు ఉన్నారు.

# క్రీడలతో పరిపూర్ణ మూర్తిమత్వం.. ఎం జి యు వి సి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 29**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవంను పురస్కరించుకొని తలపెట్టిన 3 రోజుల కార్యక్రమాలలో నేడు ఉదయం మూడు కిలోమీటర్ల పరుగు పందెం నిర్వహించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన మూడు కిలోమీటర్ల పరుగు పందెంలో 70 మంది విద్యార్థులు పాలుపంచుకోగా గెలుపొందిని వారికి ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి బహుమతులు ప్రధ్నాన చేసారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలోని సెమినార్ హాల్లో స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డా.హరీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉపకులపతి, జిల్లా స్పోర్ట్స్ అధికారి మహమ్మద్ అక్బర్ అలీ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ఉన్నత ప్రమాణాలతో క్రీడ ప్రాంగణాలను ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు పరిపూర్ణ మూర్తిమత్వాన్ని పెంపొందించే సాధనాలని గుర్తు చేశారు. ఎంజీయూలో క్రీడలకు సైతం రెండు క్రెడిట్లను అందించి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు మొబైల్ వాడకం కన్నా దేహదారుడ్యం మరియు మానసిక



ఉల్లాసం నాయకత్వ లక్షణాలను పెంపొందించి సంఘజీవనానికి, సహకారాలకు పునాది లాంటి క్రీడల పై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా స్పోర్ట్స్ అధికారి మహమ్మద్ అక్బర్ అలీ మాట్లాడుతూ ఉత్తమ సదుపాయాలు కలిగిన ఎంజీయూలో జాతీయస్థాయి క్రీడాకారులను తయారు చేయాలని అందుకు తగిన శిక్షణలు, ఖేలో ఇండియా వంటి క్రీడాలను నిర్వహించేందుకు సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. జాతి నిర్మాణంలో యువత పాత్ర కీలకమని, వారి చలన శీలత బుద్ధి పుశలతకు క్రీడలు దోహదపడతాయని గుర్తు చేశారు. ఈ సంద ర్భంగా ఈ విద్యా సంవత్సరానికి స్పోర్ట్స్ క్యాలెండర్, ఎంజీయూలో మొట్ట మొదటి సారిగా వివిధ అంశాలలో స్పోర్ట్స్ క్లబ్స్ ఏర్పాటు సంబంధించిన పోస్టర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి అధ్యాప కులు, డా రామావత్ మురళి, డా వై శ్రీనివాసరెడ్డి, కోఆర్డినేటర్ శివశంకర్ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తగిలి కార్మికులకు తీవ్ర గాయాలు.....!!

### బాధితులు పరామర్శించిన దైద రవీందర్....!!

**ప్రభాత వార్త నకిరేకల్ ఆగస్టు 29** నకిరేకల్ మున్సిపాలిటీ కార్మికులకు విద్యుత్ షాక్ తగిలింది, ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రారంభంలో శుభ్రత పనులు నిర్వహిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది, ఇద్దరు కార్మికులకు మొదట విద్యుత్ షాక్ కొట్టగా వారిని కాపాడే ప్రయత్నంలో, మూడో కార్మికుడికి షాక్ తగిలింది, ఈ



ప్రమాదంలో గాయపడిన ముగ్గురిలో ఒకరికి పరిస్థితి విషమంగా ఉంది, అతడికి మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి తరలించారు, మునిసిపల్ సిబ్బందికి ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురి అయిన, బాధితులను నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి వారికి మనో ధైర్యం చెప్పిన, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్.

# సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు 29**

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది, శుక్రవారం సాయంత్రానికి,ప్రాజెక్టు,ఇన్ ఫ్లో 246,997క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు కొనసాగుతుంది,ఈ నేపథ్యంలో ప్రాజెక్టు అధికారులు,ఔట్ ఫ్లో,246,997, క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది,26 ప్రధాన రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా,నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు,క్రస్ట్ గేట్ల ద్వారా 201,864,క్యూసెక్కుల,నీరు కొనసాగుతుంది,26 గేట్లు5 అడుగులు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం 584.80 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 304.4680,టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 9,019,క్యూసెక్కులు,ఎడమ కాల్వ నీటిని నిలిపివేశిన అధికారులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 33414,క్యూసెక్కులుఎస్ఎల్బీసీ ద్వారా 2400,క్యూసెక్కులు,ల్ఎల్సీ నుంచి 300 క్యూసెక్కులు నీరు విడుదల చేస్తున్నారు.




# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా క్రీడా దినోత్సవం

**చిట్యాల, ఆగస్టు 29, ప్రభాతవార్త**



జాతీయ భారత ప్రముఖ హాకీ క్రీడాకారుని ధ్యాన్ చంద్ జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం స్థానిక గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకున్నారు. ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని భారతదేశానికి హాకీ క్రీడలో తను చేసిన సేవలకు గుర్తుగా అతని జన్మదినాన్ని జాతీయ క్రీడా దినోత్సవంగా భారత ప్రభుత్వం 2012 నుండి జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు క్రీడల వల్ల ఉన్నత ఉద్యోగాలు కూడా సంపాదించుకోవచ్చు అని, విద్యతోపాటు క్రీడలు కూడా ప్రతి విద్యార్థికి అవసరమని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోల గోవర్ధన్, గంగాపురం రాము , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా సరఫరా చేయాలనీ సిపిఐ ధర్నా

**చిట్యాల, ఆగస్టు 29, ప్రభాతవార్త**



రైతలకు సరిపడా యూరియాను సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగ్ శ్రవణ్ కుమార్ విమర్శించారు. శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలో మాట్లాడుతూ రైతులు వేసిన వరి, పత్తి పంటలకు యూరియా కొరత మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే యూరియా కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గీత పని వారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగే సైదులు, మండల కార్యదర్శి ఎం డి అక్బర్, సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, పట్టణ కార్యదర్శి ఎస్ కే .షరీఫ్, మండల నాయకులు బాలరాజు, గుండాల సత్తయ్య, పశువుల దేవేందర్ ,పెండ్యాల శంకర్, నరసింహ, యుగంధర్ రెడ్డి, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రానికి టీవీ అందచేత

***చిట్యాల, ఆగస్టు 29, ప్రభాతవార్త***

స్థానిక జెడ్ పీ హైస్కూల్ లో ఉన్నటువంటి అంగన్వాడి మొదటి కేంద్రంనికి కొరివి వెంకన్న దంపతులు స్మార్ట్ టీవీ ని అందజేశారు. వెంకన్న దంపతులను ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, హెడ్మాస్టర్ సత్తయ్య, ఉపాధ్యాయులు బిక్షపతి, అంగన్వాడి టీచర్ అపర్ణ జ్యోతి, తల్లులు అంగన్వాడి పిల్లలు ఉన్నారు.

# ఖాజీ రామారంలో తెగిన కొత్త కుంట చెరువు గండిని వెంటనే పూడ్చాలి

*నల్గొండ రూరల్ ఆగష్టు 29, ప్రభాతవార్త:*

నల్లగొండ మండలం ఖాజీ రామారం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొత్త కుంట కట్ట తెగిపోవడంతో రైతుల పొలాలకు ఇసుకమేట చేరి తీవ్ర నష్టం జరిగింది. ఈ గండిని వెంటనే పూడ్చాలని సిపిఎం జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ రోజు సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించగా, గ్రామంలో తెగిన కుంట కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ.."ఇరిగేషన్ అధికారులు వెంటనే స్పందించి కట్టను పూడ్చాలి. రైతుల పంటలు, భూములు రక్షణ పొందేలా చర్యలు తీసుకోవాలి" అని కోరారు. అలాగే గ్రామ ప్రజలు వెల్లడించిన సమస్యలను ఆయన వివరించారు: అనేకమంది మహిళలు సంవత్సరాలుగా పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్నారని భర్త చనిపోయినప్పటికీ పెన్షన్లు ఇవ్వడం లేదని వాపోయారని తెలిపారు.కోతుల బెడద వల్ల ఇళ్లలో వస్తువులు ధ్వంసం అవుతున్నాయి, పంటలు నాశనం అవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కోతులను పట్టించి అడవుల్లో వదిలివేయాలని డిమాండ్ చేశారు.రామారం గ్రామందగ్గరగా చెత్త డంపింగ్ యార్డ్ ఉండడం కారణంగా పొగలు, దుర్వాసనలు వ్యాపించి ప్రజలు ఊపిరి పీల్చలేని పరిస్థితి ఏర్పడిందని, అనేక మంది జబ్బులు పాలవుతున్నారని తెలిపారు. ఈగలు, దోమలు, కుక్కల వల్ల ఇబ్బందులు పెరిగాయని, చెత్త డంపింగ్ యార్డ్‌ను వెంటనే తొలగించాలని



డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు నల్లగొండ ఎమ్మెల్యే, రోడ్లుభవనాల మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి గారు చెత్త డంపింగ్ యార్డ్ తొలగిస్తామని హామీ ఇచ్చినా, నేటికి రెండు సంవత్సరాలు గడిచినా చర్యలు తీసుకోలేదని సిపిఎం నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సి రెడ్డి, కొండ అనురాధ, మండల కార్యదర్శి నలుపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న, బొల్లు రవీందర్, కండె యాదగిరి, గ్రామ నాయకులు కుందారపు సైదులు, కొత్త సైదులు, మేడబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ఒకతవకమైన అవకతవకలపై కలెక్టర్ కు మాజీ ఎమ్మెల్యేల వినతి

*నల్లగొండ, ప్రభాతవార్త, ఆగష్టు 29 :*



నల్లగొండ నియోజకవర్గం లోని స్థానిక సంస్థల ఎన్నికలకు, ఓటర్ల జాబితాలకు సంబంధించి జరిగిన అవకతవకలపై నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, కంచర్ల భూపాల్ రెడ్డి.. అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు తమ నియోజకవర్గంలో ని ఓటర్ జాబితాలో ని అవకతవకలపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నల్గొండ నియోజకవర్గానికి సంబంధించి అనేక గ్రామాలలో ఓటర్ లిస్టులలో వార్డుల విభజనలో జరిగిన అవకతవక లపై నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఉన్న ఓట్లను వార్డుల వారిగా సగటుగా విభజించకుండా ఇష్టం వచ్చిన రీతిలో ఒక్కొక్క వార్డుకు ఓట్లను కేటాయించడంతో ఆ వార్డులోని రిజర్వేషన్లపై ప్రభావం చూపడమే కాకుండా వార్డు అభ్యర్థి గెలుపు ఓటమిపై ప్రభావం చూపుతుందన్నారు. నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో ఈ విధమైన లోటుపాట్లు జరిగాయన్నారు. కావున తక్షణమే ఓటర్ జాబితాలను పున సమీక్షిం చి అభ్యంతరాలకు తగు అవకాశం, సమయం కేటాయించి పూర్తి విచారణ జరిపి కొత్త ఓటర్ లిస్టులను ప్రచురించాలని కోరారు. కార్య క్రమంలో చీర పంకజ్ యాదవ్, బక్క పిచ్చయ్య, రేగట్టె మల్లికార్జున రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, అధ్యక్షులు దేవ వెంకట్ రెడ్డి, తుమ్మల లింగస్వామి, ఎలుక శ్రీనివాస్ రెడ్డి, సిరిగిరి వెంకట్ రెడ్డి, బడుపుల శంకర్, వనపర్తి నాగేశ్వర్ రావు, బొజ్జ సైదులు తదితరులు ఉన్నారు.

# జీపీ కార్మికులకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి

**పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి..**

**లేదంటే నిరవధిక సమ్మె తప్పదు. ..**

**సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ**

**నల్లగొండ, ప్రభాతవార్త, ఆగష్టు 29 :** గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డిపిఒ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ నారాయణ హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర మేము అధికారంలోకి వస్తే కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేస్తామని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని, అర్హత కలిగిన కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చి 19 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క సమస్య పరిష్కరించ



లేదని విమర్శించారు. వేతనాలు కూడా సకాలంలో రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడితేనే వేతనాలు వచ్చే పరిస్థితి వచ్చిందని అన్నారు. జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికులకు సెలవు ఇవ్వకుండా అధిక పని గంటలతో స్పెషల్ ఆఫీసర్ల వేధిస్తున్నారని ఆరోపించారు. సెలవుల పేరుతో వేతనాలు అడ్డగోలుగా కోత విధిస్తున్నారన్నారు. సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 2 న ఎంపీడీవో ఆఫీస్ ల ముందు ధర్నాలు చేస్తామని అప్పటికి పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం, యూనియన్ జిల్లా అధ్యక్షుడు పోలే సాంబయ్య, జిల్లా నాయకులు అవుట రవీందర్, పోలే సత్యనారాయణ, వరికుప్పల ముత్యాలు, యూనియన్ నాయకులు పొన్న అంజయ్య, పి.సర్వయ్య, ఎండి జహీర్, ఎర్ర అరుణ, జానయ్య, రామలింగయ్య, ఇరిగి ఎల్లేష్, పెద్దమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు




# కొండకింది చిన్న వెంకటరెడ్డి ఆశయాలను కొనసాగించాలి

**.. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్లగొండ, ప్రభాతవార్త, ఆగష్టు 29 :** ప్రముఖ విద్యావేత్త కొండకింది చిన్న వెంకటరెడ్డి ఆశయాలను కొనసాగించాలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలో శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ విద్యావేత్త కొండకింది చిన వెంకట్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. "విద్య ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు" అన్న నమ్మకంతో విద్యా సంస్థలు నెలకొల్పి, లాభాపేక్ష లేని విద్యను అందించారు. విద్యావేత్తగా ఆయన చేసిన కృషి అపారమైనదని అన్నారు. వారి ఆశయాలు, స్ఫూర్తిని కొనసాగిస్తూ ముందుకు సాగడం మా బాధ్యతగా భావిస్తున్నానని మంత్రి అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, కోమటిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ మోటారు దొంగల అరెస్ట్

**తిరుమలగిరి సాగర్ ప్రభాతావార్త ఆగష్టు 29:**



మండల కేంద్రంలో ని గత రెండు నెలలుగా తిరుమలగిరి సాగర్ గ్రామ శివారు రాజవరం మేజర్ కెనాల్ వెంబడి ఉన్న వ్యవసాయ మోటార్ దొంగలు దొంగలించగా రైతుల పిరియాదు మేరకు కేసు నమోదు చేసి సి ఐ శ్రీనివాస్ ఎస్ ఐ వీరశేఖర్ మోటార్ దొంగతనం చేస్తున్న దొంగలు జటావత్ కిట్టు కటికర్ల మురళి కంచర్ల రాజ్ కుమార్ పేరిక అభినయ్ సపవత్ భగవాన్ వేముల యోబు అను వారిని శుక్రవారం అరెస్ట్ చేయగ గణేష్ అనే నేరస్తుడు పరారిలో ఉన్నాడు అన్నారు నిందితుల నుండి 1,35,000/!! రూపాయల విలువ గల 8 మోటార్లు,ఒక పల్సర్ బైక్ మరియు ఒక ఆటో ను స్వాధీన పరచుకొని వీరిని రిమాండ్ కి పంపడం జరిగింది అన్నారు.

# ఈపంట డిజిటల్ క్రాఫ్ నమోదును క్షేత్రస్థాయిలో పరిశీలిన

**జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్**

**పెద్ద అడిశర్లపల్లి, 28 ఆగస్టు ప్రభాతవార్త:** ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలన్నింటికీ విధిగా రైతులందరికీ ఈ పంట నమోదు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ సూచించారు. శుక్రవారం నాడు ఉమ్మడి పిఏపల్లి మండలంలోని గుడిపల్లి, గణపురం గ్రామాల్లోని రైతుల తో కలిసి పంట పొలాలను పర్యటించి, పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలని సూచించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ లబ్ధిపొందే రైతులు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పరిష్కరించుకోవా లని తెలిపారు. పంట సాగుకు ముందు భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. తద్వారా అవసరమైన ఎరువులు సరైన మోతాదులో వాడాలని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు బీమా సౌకర్యాలు పొందాలంటే ప్రతి ఒక్క రైతు సమీపంలోని రైతు సేవా కేంద్రమునకు వెళ్లి ఈ పంట నమోదును చేసుకోవాలని అన్నారు. రైతులు పంట పొలాల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయుటకు అధికారులకు సహకరించాలని సూచించారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఎక్కువగా ఏ రకాలు పంటలు సాగు చేస్తున్నారు .పెట్టుబడి ఎలా అవుతుంది ఎరువుల లభ్యత ఎలా ఉంది అని రైతులను అడిగి తెలుసుకున్నారు. పంట నమోదు చేసుకోవడం ద్వారా పంటను అమ్ముకునే సమయంలో రైతుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన తెలిపారు. ప్రస్తుత తరుణంలో మనకు ఉపయోగపడే వరి పంటలను రైతులు సాగు చేయాలని తద్వారా గిట్టుబాటు ధరతో పాటు రైతులు కు లాభసాటిగా ఉంటుందని, మండలంలోని రైతులందరికీ సరిపడ యూరియాను అందుబాటులో ఉంచుతామని ఆయన తెలిపారు, కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి రావుల పాండు, ఏఈఓ ఆర్ సర్దార్, రైతులు శ్రీనివాసరావు, భద్రయ్య పాల్గొన్నారు.



# బాలికల ఎస్సీ హాస్టల్ లోసోదాలు చేసిన ఏసీబీ అధికారులు

## హాస్టల్ వార్డెన్ నిరక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది

## ఏసీబీ డిఎస్పి జగదీష్ చందం

*రామన్నపేట ఆగస్టు 29 ప్రభాతవా*

మ్తండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో శుక్రవారం ఏ.సీ.బీ అధికారుల బృందంతో పాటు శానిటరీ అధికారి, తూనికలు కొలతల అధికారి, ఫుడ్ ఇన్స్పెక్టర్ లు కూడా ఈ సోదాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ.సీ.బీ డిఎస్పి జగదీష్ చందర్ విలేకరులతో మాట్లాడారు. తాము తనిఖీలు చేయడానికి హాస్టల్ కు వచ్చిన సమయంలో సంబంధిత వార్డెన్ అందుబాటులో లేరని వాచ్మెన్ యాదమ్మ మాత్రమే ఉందని హాస్టల్లోని పలు రికార్డులను



పరిశీలించగా అడుగడుగునా సంబంధిత వార్డెన్ రాజోలు భాయి నిరక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని వారు తెలిపారు. హాస్టల్ రికార్డులో 40 మంది పేర్లు ఉండగా 9 మంది మాత్రమే హాజరయ్యారని, ఈ విషయంపై వార్డెన్ ను అడగగా పండుగకు వెళ్లారని అస్పష్టమైన సమా ధానం ఇచ్చారని అన్నారు. హాస్టల్ ఆవరణలో ఉన్న బాత్రూం లు పూర్తిగా అపరిశుభ్రంగా ఉన్నాయని, కనీసం లోపలి నుండి బోల్టులు కూడా లేవని ఆయన అసహనం వ్యక్తం చేశారు. అలాగే రీడింగ్ రూములు బెడ్ రూములు అపరిశుభ్రంగా ఉన్నాయని, విద్యార్థులకు భోజనం అందించడంలో మెనూ కనీసం పాటించడం లేదని, ఈరోజు మైసూర్ బోండాలను కడాయిలో చేయకుండా స్టీల్ బేసిన్లో చేస్తుండడం తమకు కనిపించిందని, ఈ విషయంపై సిబ్బందిని వార్డెనును అడగగా అర్థం లేని సమాధానాలను ఇచ్చారని వారు అన్నారు. ఇలా వంటలు చేయడం ద్వారా ద్వారా విద్యార్థులు జబ్బులకు గురికావాల్సి వస్తుందని, హాస్టల్ కు వచ్చే దారి పూర్తిగా బురదమయం గా మారి విద్యార్థినిలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు చెప్పారు .ఈ విషయాలన్నిటిని తాను సంబంధిత ఉన్నతాధికారులకు నివేదించినునట్లు డి.ఎస్.పి తెలిపారు .ఈ తనిఖీల్లో ఫుడ్ ఇన్స్పెక్టర్ నిమ్మల శివశంకర్, తూనికలు కొలతల అధికారి వల్లపు శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ నంద్యాల ప్రదీప్ రెడ్డి, ఆడిటర్ పెరికె ప్రసన్నకుమార్ వారి సిబ్బంది పాల్గొన్నారు

# రోడ్ పై నిల్వ ఉన్న నీళ్లను వెంటనే తొలగించాలి

*బీబీనగర్, ఆగస్టు 29 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ఏయిమ్స్ హాస్పిటల్ కి వెళ్లే సర్వీసు రోడ్ లో ఇటీవల కురిసిన వర్షాలతో నీళ్లు నిల్వ ఉండడంవల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం జరుగుతుందని, వెంటనే నీళ్లను తొలగించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నిల్వ ఉన్న నీటిలో నిలబడి సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ అటు ఎయిమ్స్ వైపు, ఇటు రంగాపురం వైపు సర్వీస్ రోడ్ ఎత్తు ఉండడం వల్ల నీళ్లు నిల్వ ఉన్నచోట డౌన్ కావడంతో ఇక్కడ నీళ్లు నిలుస్తున్నాయని అన్నారు. వర్షం పడ్డ ప్రతిసారి రవాణాకు అంతరాయం కలుగుతుందని, దీనికి శాశ్వత పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రోడ్డు నిర్మాణం చేస్తున్న సమయంలో సర్వీస్ రోడ్డుకు కుడివైపున ఉన్న పొలాల్లోకి నీళ్లు వెళ్లేవని అన్నారు. ఇప్పుడు సర్వీస్ రోడ్డు వెంట హోటల్స్, టీ షాప్స్, ఇతర దుకాణాలు ఏర్పడడం వల్ల నీళ్లు పొలాల్లోకి వెళ్లలేక ఇక్కడే నిల్వ ఉండడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. టూ వీలర్, ఫోర్ వీలర్ వెహికిల్స్ నీటిలో ఆగిపోతున్నాయని, దీంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి రవాణాకు అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ఇట్టి సమస్య మరింత జటిలం కాకుండా ఉండాలంటే స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు జోక్యం చేసుకొని ఇట్టి స్థలాన్ని పరిశీలించి శాశ్వత పరిష్కారానికి తగిన నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్, శివగల్ల బాలయ్య, సుగుణమ్మ, ఎరుకలి నరసింహ, స్వర్ణలత, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యలను పరిష్కరించాలి: బిజెపిబీబీనగర్,

*ఆగస్టు 29 ప్రభాతవార్త:*

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్, మండల అధ్యక్షుడు భువనగిరి సదానందం గౌడ్ లు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మండలంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక సమావేశాన్ని




నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై వర్షం నీరు నిలుస్తున్న పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్య వెంటనే పరిష్కరించాలని కోరుతూ టోల్ ప్లాజా యాజమాన్యానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని, కొండమడుగు లోని డబుల్ బెడ్ రూమ్ లను సందర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మాణం చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంచకపోవడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినట్లు తెలిపారు. పది సంవత్సరాల బీఆర్ఎస్, రెండు సంవత్సరాలు కావస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు డబుల్ బెడ్ రూమ్ లను పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి ప్రభాకర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యక్షులు అప్పిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ధరావత్ బాల్య నాయక్, బార్ల ఐలయ్య, మండల కార్యదర్శిలు మోటే మహేష్, రాంపల్లి రేణుక, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బిట్ల రవి, సీనియర్ నాయకులు కొలను లక్ష్మారెడ్డి, ముస్కే సుధాకర్ రెడ్డి, అప్పి రెడ్డి సురేష్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద చెరువును పరిశీలించిన పింగల్ రెడ్డి

*బీబీనగర్, ఆగస్టు 29 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని పెద్ద చెరువును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలు పింగల్ రెడ్డి అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. వరుసగా



కురిసిన వర్షాలతో బీబీనగర్ పెద్ద చెరువు నిండుకుండలా మారి మత్తడి దుంకెందుకు సిద్ధంగా ఉండడంతో తన సొంత నిధులతో అలుగు వద్ద ఉన్న కంప చెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ ఏఈ నలిని, పంచాయతీ కార్యదర్శి జాకీర్, మాజీ ఎంపిటిసి పంజాల వెంకటేష్ గౌడ్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, పంజాల ధనంజయ్ గౌడ్, నారగోని మహేష్ గౌడ్, ఎండి మోహిన్, వెంకటేష్, నరసింహ్మా,ఎండి హాజీ, శివ తదితరులు ఉన్నారు.

# ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

*భువనగిరి, ఆగస్టు 29 ప్రభాతవా*

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శుక్రవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో రాయగిరి 3,4 వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు మున్సిపాలిటీలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, ఇప్పటి వరకు ఎంత మేర నిర్మాణ పనులు జరిగాయని, నిర్మాణపు పనులు జరిగినంతవరకు లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అడిగితెలుసుకున్నారు.లబ్ధిదారులు అందరూ కూడా ఇండ్లు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. డబ్బులు మీ ఖాతాల్లో ప్రతి సోమవారం జమ అవుతాయని తెలిపారు.గ్రామంలో ఎవరు అయినా ఇందిరమ్మ ఇండ్ల ఇప్పిస్తాం, వెంటనే డబ్బులు వేయిస్తాం మని డబ్బులు అడిగితే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలి అన్నారు. అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# భువనగిరి వార్త

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

## రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు

*బీబీనగర్, ఆగస్ట్ 29 ప్రభాతవార్త:*

గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాటు చేయాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పెద్ద చెరువు



వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిమర్జన ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. గణపతి నిమర్జనానికి ఎటువంటి ఆటంకం లేకుండా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డీసీపీలు ఆక్షాన్ష్ యాదవ్, అడిషనల్ డీసీపీ లక్ష్మీ మ్రనారాయణ ఏసీపీ రాహుల్ రెడ్డి, ట్రాఫిక్ డిసిపి మనోహర్, ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, స్థానిక సీఐ ప్రభాకర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ మధుసూదన్ రెడ్డి, ఎస్ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాష దినోత్సవ వేడుకలు

*బీబీనగర్, ఆగస్టు 29 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని హారిక హై స్కూల్ లో శుక్రవారం తెలుగు భాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఈ. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి పంతులు తెలుగు వాడక భాష ఉద్యమ పితామహుడున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీ మ్రనారాయణ, తెలుగు ఉపాధ్యాయులు జి. భాస్కర్, లక్ష్మి మ్ర, భవాని తదితరులు పాల్గొన్నారు.



# భీమారం సూర్యాపేట రోడ్డు మిగిలిపోయిన పనులను తక్షణమే పూర్తి చేయాలి

**వేములపల్లి,ఆగస్టు 29 (ప్రభాతవార్త):**

సిపిఎం పార్టీ నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు రేముడాల పరశురాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సంవత్సరాలు గడువస్తున్న ఎన్నిసార్లు అధికారులకు మెమొరడం ఇచ్చిన భీమారం సూర్యాపేట రోడ్డు మోక్షం లేకుండా పోయిందనేది ఆయన అన్నారు వర్షాలు కురిసి గుంటలు పెద్దగైన ఆ గుంటల రోడ్డు మీద తిరుగుతున్నటువంటి అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకునే పరిస్థితిల్లో లేరు టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు మోసపూరిత మాటలు చెప్పి కాలం గడుపుకొని వెళ్లిపోయింది ఇప్పుడున్న ప్రభుత్వం రెండు సంవత్సరాలు కావొస్తుంది ఈ యొక్క చిన్న రోడ్డు విషయంలో పూర్తి చేయలేని పరిస్థితిలో ప్రజాప్రతినిధులు ఆలోచిస్తున్నారు. ఈ రోడ్డు సూర్యాపేట ఆర్ అండ్ బి నల్గొండ ఆర్ అండ్ బి మిర్యాలగూడ ఆర్.ఎం.పి పరిధిలో ఈ రోడ్డు విస్తరణ ఉన్నది సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ఈ రోడ్డు మార్గంగా నడిచే ప్రజల బాధలు పట్టించుకునే ఎదలో లేరు ఈ రోడ్డుకు గతంలో గ్యాంగ్ మెన్లు ఉండేది కానీ వారిని తొలగించిన తర్వాత గుంటలు పూడ్చే పరిస్థితిలో కూడా అధికారులు



లేరు ప్రభుత్వాలు సహకరించడం లేదు అయినా ఈ రోడ్డుమీద నడిచే ప్రజలకు రోజు ఏదో ఒక పద్ధతిలో యాక్సిడెంట్ ద్వారా చాలామంది చనిపోయి దెబ్బలు తలగించుకొని వికలాంగులై తిరుగుతున్నారు అయినా అధికారులు పట్టించుకున్న పరిస్థితుల్లో లేరని వారు హెచ్చరించారు అసంపూర్తిగా ఉన్నటువంటి గుంటల రోడ్డును తక్షణమే పూర్తి చేయాలని చెప్పి వారు అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రెమడాల బిక్షం బొమ్మగానే మహేందర్ సైదులు పంబ ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

**త్రిపురారం. ప్రభాతవార్త:**

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలలో ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా అవగాహనతో కూడిన అప్రమత్తత తో వ్యవహరించాలని ఎస్ఐ కైగూ రి నరేష్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద భక్తులు, ప్రజలు అప్రమత్తత తో ఉండేలా నిర్వాహకులు అవసరమైన చర్యలు చేపట్టాలని, వాహనదారులు పరిమిత వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలన్నారు. విద్యుత్ స్తంభాలు, వైర్లను ముట్టుకోవద్దని, పంట పొలాలలో ఫోన్లు మాట్లాడకూడదని, కాలువలు, కుంటలు, చెరువులు, వాగులు వద్దకు వెళ్ళి రాదని హెచ్చరించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రమాదాలకు దారితీస్తుందని వర్షాకాలం వెళ్లేంతవరకు వాటిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శబ్ద



కాలుష్యానికి కారణమైన లౌడ్ స్పీకర్లు, డీజే లతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. విద్యుత్ వైర్లు కిందికి వేలాడిన, లూజు లైన్లు ఉన్న సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. మండ పాల వద్ద తెగిన, పాడైన విద్యుత్ వైర్లను వినియోగించవద్దని, అనుభవజ్ఞను లైన ఎలక్ట్రిషన్ తో మాత్రమే లైటింగ్, సౌండ్ సిస్టం లను భద్రత ప్రమాణాలతో ఏర్పాటు చేసుకోవాలన్నారు. చిన్నపిల్లలు విద్యుత్ పరికరాలు దగ్గరికి వెళ్లకుండా చూడాలని ఎదవాకుండా కోరారు. ఏమైనా ప్రమాదకరమైన పరిస్థితులు గమనించిన వెంటనే పోలీసులకు లేదా విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు. గణేష్ ఉత్సవాన్ని సురక్షితంగా ప్రశాంతంగా ఆనందంగా జరుపుకుందామని రాణ భద్రత మనందరి బాధ్యత అన్నారు.

# లోక కళ్యాణార్థమే శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం.

### ఎమ్మెల్యే బి ఎల్ ఆర్. ఎంపీ రఘువీర్ రెడ్డి

**మిర్యాలగూడ. ఆగస్టు 29 ప్రభాతవార్త.** విశ్వ మానవ సౌభ్రాతృత్వం కోరుతూ లోకకళ్యాణార్థమే శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించినట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. తన తనయుడు బత్తుల సాయి ప్రసన్న వెన్నెల వివాహ మహోత్సవ అనంతరం దామచర్ల మండలంలోని వాడపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దివ్య క్షేత్రంలో ఈ కళ్యాణ మహోత్సవం వేడుకలు అభిమానులు నాయకులు పార్టీ కార్యకర్తల సమక్షంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు వీక్షించిన ఈ స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి నల్గొండ ఎంపీ కుందూ రు రఘువీర్ రెడ్డి దంపతులు హాజరై కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అంతకుముందు ఆలయ కమిటీ నిర్వాహ



కులు వారిని ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో పలికి పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు స్వామి వారి జ్ఞాపకను అందజేశారు. అనంత ఈ కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మంకెన చిన్న కోటిరెడ్డి, కేతావత్ శంకర్ నాయక్, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూ రు జయ వీర్ రెడ్డి, బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు ఉన్నారు

# యువకుడి అనుమానాస్పద మృతి కేసులో నిందితుడి రిమాండ్ ..

### ట్రాక్టర్ కి అమర్చిన ఇనుప గొర్రు తాకి మృతి చెందినట్లు గుర్తింపు

**మిర్యాలగూడ. ఆగస్టు 29 ప్రభాతవార్త** పట్టణంలోని 6 వార్డు ఇందిరమ్మ కాలనీలో జరిగిన యువకుని అనుమానాస్పదమృతి కేసును మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు చేదించారు. సీఐ మోతీ రాం శుక్రవారం మీడియా కి తెలిపిన వివరాల ప్రకారం.... ఇందిరమ్మకాలనీ కి చెందిన మాదగోని సత్య నారాయణ కొడుకు ఈశ్వర్ (19) ఈ నెల 17వ తేదీ రాత్రి మెడకు బలమైన గాయంతో మృతి చెంది చింతపల్లి రోడ్ పై పడి ఉన్నాడు. ఈ కేసు పరిశోధనలో కనగల్ మండలం కంచన పల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని కం డ్రైవర్ అయిన గోరంట్ల రాఫెల్ నిందితుడిగా తేలగా శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....కనగల్ మండలం కంచన పల్లి గ్రామానికి చెందిన గోరంట్ల రాఫెల్ మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామంలో ఉన్న తమ పొలంలో కరిగట్టు ముగించుకొని ట్రాక్టర్ కి నాగళ్ళ తో పాటు పది అడుగుల పొడవైన ఇనుప గొర్రు తగిలించు కొని వస్తున్నాడు. రాత్రి వేళ బైక్ పై వెళ్తున్న ఈశ్వర్ కి ట్రాక్టర్ కి అమర్చిన ఇనుప గొర్రు బలంగా గుద్దుకొని గొంతు, దవడ, కుడి చేతికి బలమైన గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో భయపడ్డ రాఫేల్ ట్రాక్టర్ తో సహా పారిపోయాడు. ఈశ్వర్ తండ్రి సత్యనారాయణ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సమీపంలోని సీసీ ఫుటేజ్, సాక్షులను విచారించగా ట్రాక్టర్ గొర్రు తాకడం వల్లనే మృతి చెందినట్లు గుర్తించారు. రోడ్డు నిబంధనలకు విరుద్ధం గా ఎదుటి వాహనదారులకు కనిపించకుండా ప్రమాద కరంగా ఇనుప గొర్రు అమర్చి అజాగ్రత్తగా వేగంగా ట్రాక్టర్ నడపడం వల్లనే యువకుడు మృతి చెందినట్లు తేలగా ప్రమాదానికి కారణం అయిన ట్రాక్టర్ సీజ్ చేసి రాఫెల్ ని అరెస్ట్ చేసి కోర్టు కి రిమాండ్ కి తరలించినట్లు సీఐ తెలిపారు. అనుమానస్పద మృతి కేసు నిందితుణ్ణి చాక చక్యంగా పట్టుకున్న పోలీసు సిబ్బంది సైదులు, శ్రీనివాస్,.వీరబాబు, నరసింహ్మా, తమీజుద్దీన్, ప్రసాద్ లను డి ఎస్పీ రాజశేఖర్ రాజు అభినందించారు.

# గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

**మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త** మిర్యాలగూడ మండలంలోని తడకమళ్ళ శివారు సాగర్ ఎడమ కాలువ తలుపుల వద్ద శుక్రవారం బచ్చు నారాయణ(95) మృతదేహం దొరికినట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై ఎం లక్ష్మయ్య తెలిపారు. త్రిపురారం మండలం బాబు సాయి పేట గ్రామానికి చెందిన మృతుడు నారాయణ గురువారం రాత్రి బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి ఎడమ కాలువలో పడిపోయాడు. కుమారుడు సాంబయ్య ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకొని మృతదేహం కోసం వెతుకుతుండగా తడక మల్ల శివారులో లభ్యమైనట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.



## మిర్యాలగూడ




# దరఖాస్తు గడువు పెంచలంటూ వినతిపత్రం అందచేత

**మాడుగులపల్లి, ఆగస్టు 29(ప్రభాత వార్త)**



జాతీయ కుటుంబ సంక్షేమ పథకానికి దరఖాస్తూల గడువు పెంచలంటూ మండల పరిషత్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ మల్లయ్య కు,సీపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా యాదయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,అవగాహన లేమితో అనేక మంది మహిళలుఇంకా దరఖాస్తులు చేసుకోలేదని,కావున దరఖాస్తులకు గడువు పెంచాలని తెలిపారు.

# ఓటర్ల జాబితాపై అఖిలపక్ష సమావేశం.

**మాడుగులపల్లి, ఆగస్టు 29(ప్రభాతవార్త)**

గ్రామ పంచాయతీ 2వ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఇంచార్జ్ ఎంపీడీఓ సంగీత తెలిపారు. శుక్రవారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం, మండలంలోని 28 గ్రామపంచాయతీలలోని 238 వార్డులకు సంబంధించిన ఫోటో ఓటర్ల, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలను ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో నోటీస్ బోర్డు లపై ప్రదర్శించారని,వాటి పై అభ్యంతరాల స్వీకరణకు నిర్వహించే ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు సకాలంలో హాజరుకావాలన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను త్వరితగతిన అందించాలి: ఎమ్మెల్యే బి ఎల్ ఆర్.

**మిర్యాలగూడ. ఆగస్టు 29 (ప్రభాతవార్త):**



ప్రభుత్వం పేదల సొంతింటి కల సాకారం చేసే దిశలో భాగంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను త్వరితగతిన అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై జిల్లా హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటిలతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించి అధికారుల పర్యవేక్షణలో నిర్మాణ దశలకు అనుగుణంగా అధికారులకు సహకరించి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలన్నారు. వివిధ కారణాలతో ఆగిన బిల్లులను పరిశీలించి పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించేలా చూడాలన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని అర్హులు ఎవరు ఆందోళన చెందవద్ద న్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు శేషగిరి శర్మ, అలివేలు మంగమ్మ, సంగీత పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు

మేళ్లచెరువు ఆగష్ట్ 29 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో





వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్రనామ కుం కుమార్చనలు, అమ్మవార్లకు పాలాభి షేకములు, మంగళ హారతులు, విశేష అర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. గణపతిస్వామివారి నవరాత్రుల ఉ త్సవ కార్యక్ర మాల్లో భాగంగా మూడవరోజు అన్ని గ్రామాలలో గణపతి హోమములు, అభిషేకములు, దైవ నామస్మరణ భజనలు, కీర్తనలు,అనేక పూజా కార్యక్ర ^మాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ ,శివధనుంజయ శర్మ,యాతవాకిళ్ల భాను కిరణ్‌శర్మ,సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచా ర్యు లు,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదే వాచా ర్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ,వామదేవ శివాచా ర్య,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు

### .. మండల వ్యవసాయాధికారి పద్మ

మేళ్లచెరువు ఆగష్ట్ 29 ప్రభాతవార్త

స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో మండల వ్యవసాయ అధికారి జాకోత్ పద్మ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రాయితీలపై అందజేస్తున్న వ్యవసాయ పనిముట్లను రైతులు పొందాలని, అభివృద్ధి చెందాలని కోరారు. మేళ్లచెరువు మండలానికి చేతితో, బ్యాటరీతో మందు కొట్టే పంపులు 156 మంజూరయ్యాయని, జనరల్‌కు 117, ఎస్సీ 25, ఎస్టీ 14 కేటాయించామని రాయితీ రూ.1,000లుఉందని అన్నారు. తైవాన్ పవర్ స్ప్రేయర్లు 24 ఉన్నాయని రాయితీ రూ.10 వేలు ఉందని, జనరల్‌కు 18, ఎస్సీ 4, ఎస్టీ 2 కేటాయించామని, రోటో వేటర్లు 7 మంజూరయ్యాయని, రాయితీ రూ.50 వేలు ఉందని, జనరల్‌కు 5, ఎస్సీ 1, ఎస్టీ 1 కేటాయించామని, విత్తనములు మరియు ఎరువులు వేసే డ్రిల్ మిషన్లు 2 మంజూరయ్యాయని, రాయితీ రూ.30 వేలు ఉందని, జనరల్ 1, ఎస్సీ 1 కేటాయించామని, ట్రాక్టర్‌తోదున్నే కల్టివేటర్ డిస్కోహారో, నాగలి, దమ్ము చక్రాలు 11 మంజూరయ్యాయని, రాయితీ రూ.20 వేలు ఉందని, జనరల్ 8, ఎస్సీ 2, ఎస్టీ 1 కేటాయించామని, పొలంగట్టు వరాలు చెక్కే యంత్రం 1 మంజూరైందని, రాయితీ రూ.15 వేలు ఉందని జనరల్‌కు కేటాయించామని అన్నారు. కలుపుతీసే పవర్ వీడర్ 1 మంజూరైందని, రా యితీ రూ.35 వేలు ఉందని, ఎస్సీకు కేటాయించామని, బ్రష్ కట్టర్లు 2 మంజూరయ్యాయని, రాయితీ రూ.35 వేలు, జనరల్‌కు 1, ఎస్టీ 1 కేటాయిం చామని, ట్రాక్టర్‌కు అమర్చే పవర్ పిల్లర్ 1 మంజూరైందని, రూ.1 లక్ష రాయితీ ఉందని, జనరల్‌కు కేటాయించామని, వరిగడ్డి కట్టే యంత్రములు 2 మ ంజూరయ్యాయని, రూ. 1లక్ష రాయితీ ఉందని, జనరల్ 1, ఎస్టీ 1 కేటాయించామని తెలిపారు. ఈ వ్యవసాయ పనిముట్లు రాయితీలపై పొందుటకు రైతులు సెప్టెంబర్ 6వ తేదిలోపులో దరఖాస్తులు ఇవ్వాలని, అట్టి దరఖాస్తుకు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్ జతపరచాలని, ట్రాక్టర్‌కు సంబంధించిన పనిముట్లు పొందేవారు ట్రాక్టర్ ఆర్‌సి జిరాక్స్‌ను జతపరచాలని తెలిపారు. ఇంకా వివరాలు కావలసినవారు మండల వ్యవసాయఅధికారి సెల్ః 8977755707 ద్వారా తెలుసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రైతులు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## మహా సిమెంట్‌కు దక్కిన అంతర్జాతీయ నాణ్యతా సర్టిఫికెట్

మేళ్లచెరువు ఆగష్ట్ 29 ప్రభాతవార్త

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్‌లో గల 1వ, 2వ, 3వ యూనిట్లలో తయారవుతున్న మహా సిమెంట్‌కు నాణ్యతలో అంతర్జాతీయ సర్టిఫికెట్ దక్కింది. శు క్రవారం దేశ రాజధాని న్యూఢిల్లీలో నేషనల్ అక్రిడేషన్ బోర్డు




ఫర్ టెస్టింగ్ క్యాలిబరేషన్ లేబరేటరీ సంస్థ ఆధ్వర్యంలో దేశంలోనే అగ్రగామి అయిన ఎన్ ఏబిఎల్ అక్రిడేషన్ టెస్టింగ్ సర్టిఫికెట్‌ను కేంద్ర స్థాయికి చెందిన సిఈవో వెంకటేశ్వరన్, డిప్యూటి డైరెక్టర్ రాహుల్ జైన్ చేతుల మీదుగా మై హోంజనరల్ మేనేజర్ భాస్కరరెడ్డికు సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక పరిశ్రమలో జరిగిన సభలో ప్లాంట్ హెడ్ నందనముడి శ్రీనివాసరావు మాట్లా డుతూ మనం తయారు చేస్తున్న మహా సిమెంట్‌కు అంతర్జాతీయ స్థాయి నాణ్యత సర్టిఫికెట్ దక్కడం చాలా సంతోషమని, చాలా శుభకరమని అన్నారు. సిమెంట్ ఉత్పత్తిలో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ఉద్యోగులను, కార్మికులను ప్రతి ఒక్కరిని అభినందించారు. హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో ఎన్‌ఏబిఎల్ డైరెక్టర్ పంకజ్, జాయింట్ డైరెక్టర్ గాయత్రి, మైహోం ప్రతినిధి నగేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 29 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో శుక్రవారం జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్



చిత్రపటానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులకు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా విద్యార్థుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పోసాని వెంకటరమణారావు మాట్లాడుతూ భారతదేశ జాతీయ క్రీడ అయిన హాకీలో నైపుణ్యం గల హాకీ క్రీడాకారుడిగా ధ్యాన్‌చంద్ ఒలంపిక్స్ క్రీడలలో స్వర్ణ పతకాన్ని సాధించి దేశానికి పేరుతెచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రేమ్‌సాగర్, శ్రీనివాసరెడ్డి ,నాగకన్య ,సంధ్య ,కవిత,నవీన్‌కుమార్,లావణ్య,పలువురు విద్యార్థులు పాల్గొ న్నారు.




## ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలకు త్వరలోనే పరిష్కారం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 29 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలు పరిష్కారం జరిగే అవకాశం ఉందని పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతా రామయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో పలువురు పెన్షనర్ల జన్మదిన సామూహిక



వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి సెప్టెంబర్ 2న ఉద్యోగ సంఘాలతో సమస్యల విషయమై చర్చించడానికి ముందుకు రా వడంను స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ చర్చలలో ప్రధానంగా హెల్త్ కార్డుల సమస్యల పరిష్కారం జరగడంతోపాటు పెండింగ్ బిల్లులు చెల్లించే అవకా శం ఉందని అన్నారు. పెన్షనర్లు నిర్మల్ జిల్లాలో బాల్య వివాహాలను రూపుమాపడానికి అక్కడ ఉన్న నిరక్షరాస్య గ్రామీణులను చైతన్యపరిచే కార్యక్రమంచేస్తున్నట్లు తెలిపారు. పాత పెన్షన్ విధానం తీసుకు రావడానికి కృషి చేస్తామని, ఆర్థికభారం లేని ఉద్యోగుల డిమాండ్లను ముఖ్యమంత్రి వెంటనే ఒప్పుకునే పరిస్థితి ఉందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆగష్ట్ నెలలో జన్మించిన వారందరికీ సంఘం తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ పుట్టినరోజు జరుపుకుంటున్న సీనియర్ సిటిజన్ల ప్రధాన కార్యదర్శి ధర్మూరి వెంకటేశ్వర్లును శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు బొల్లు రాంబాబు,అంకతి అప్పయ్య,కొప్పుల వీరారెడ్డి,దేవన్న ,ఎం.ఎస్.ఎన్. రాజు,ముక్కా మధు,తాటి ప్రభాకర్‌రెడ్డి,లక్ష్మయ్య, విజయమేరి, రవికుమార్,కెవిఎన్.మూర్తి,ఎంబి.దేవదానం,శౌరి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్దే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లక్ష్యం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 29 ప్రభాతవార్త

హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల అభివృద్ధే లక్ష్యంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డిలు కృషి చేస్తున్నారని 14వవార్డు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంఛార్జ్ దగ్గుపాటి బాబూరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని టౌన్‌హాల్‌లో ఉత్తమ్ దంపతుల చిత్రపటాలకుపాలాభిషేకం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రూ.3.60 కోట్లతో ఏరియా ఆస్పత్రిలో ఓపి బ్లాక్, దోభీఘాట్, పార్కింగ్‌షెడ్ల నిర్మాణానికి, అలాగే రూ. 1.25 కోట్లతో డయాలసిస్, రక్తనిధి కేంద్రం, రూ. 3.15 కోట్లతో సిటిస్కాన్ మిషన్‌ను పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేశారని కొనియాడారు. అభివృద్ధికి కేంద్రాలుగా కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలు ముందుకు దూసుకు వెళుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు ఇందిరమ్మ కమిటి మెంబర్ కోలపూడి దయాకర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెడపంగు రాము,నాయకులు కస్తాల రవి,పాశం నర్సింహారావు,కోలపూడి ప్రవీణ్,కళ్యాణ్,ఉండేటి కిశోర్,ఊదరి రంజిత్,దాసరి అరుణ్,నారాయణ,రావిరాల జోజి,దేవమణి తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్టలో ఘనంగా శ్రీ స్వామివారి జన్మనక్షత్రం స్వాతి వేడుకలు

వేలాదిగా తరలివచ్చి గిరి ప్రదక్షణ చేసిన భక్తజనం

**యాదగిరిగుట్ట, ఆగస్టు 29, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనృసింహస్వామి వారి క్షేత్రంలో శ్రీస్వామివారి జన్మనక్షత్రం స్వాతి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. వేకువ జామున రెండు రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తజనులు తరలివచ్చి స్వామి వారి నామస్మరణతో గిరిప్రదక్షిణ చేశారు. అనంతరం కొండపైన స్వయంభుల దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అధికారులు అర్చక స్వాములు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈవో వెంకట్రావు



ఆధ్వర్యంలో శ్రీస్వామివారికి శతకటాభిషేకం నిర్వహించారు. సుగంధద్రవ్య పుణ్య జలాలతో పిల్లలతో శ్రీ స్వామివారికి అభిషేకం చేశారు. భక్తులకు



తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. శ్రీ స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా ఆలయాన్ని పూలమాలలువిద్యుత్తు దీపాలతో పచ్చని తోరణాలతో అలంకరించారు.




# రాజపేటలో అన్నదాతకు యూరియా కష్టాలు

- ఒక్క బస్తా కోసం గంటల పాటు పడిగాపులు
-మరో 400 టన్నులు యూరియా అవసరం
-నిరసన తెలిపి నినాదాలు చేసిన రైతన్నలు

**రాజపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాజపేట మండలంలో యూరియా కొరతతో రైతులు రోడ్డెక్కి అవస్థలు పడుతున్నారు. కావలసింది కొండంత వచ్చింది గోరంత అన్నట్లుగా యూరియా సరఫరా ఉంది. శుక్రవారం రాజపేట మండల కేంద్రంలోని రేణికుంట పిఎసిఎస్ గోదాము వద్ద ఉదయం నుండి మధ్యాహ్నం వరకు రైతులు యూరియా కోసం బారులు తీరి పడిగాపులు కాసారు. 222 బస్తాలు రాగా, సుమారు వెయ్యికి పైగా రైతులు యూరియా బస్తాల కోసం ఎదురు చూశారు. తమకు కావాల్సిన యూరియా బస్తాలు ఇవ్వాలని ఉదయం పట్టా



పాసు పుస్తకాలు ఆధార్ కార్డు జిరాక్స్ లను వరుస క్రమంలో నుంచి ఆశతో నిలబడ్డ రైతులకు నిరాశ మిగిలింది. అవసరమున్నన్ని కాకుండా కేవలం రైతుకు ఒకటి లేక రెండు బస్తాలు మాత్రమే అందించి ఈపాస్ మిషన్లో నమోదు చేశారు. మరో 4 టన్నులు యూరియా వస్తేనే రాజపేట మండలంలో సరిపోతుందని అధికారులు తమ నివేదికల ద్వారా తెలిపారు. రెండు రోజులకు ఒక



సారి 10 టన్నుల యూరియా వస్తుందని రైతు లందరికీ దశలవారీగా ఇవ్వడం జరుగుతుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ అధికారి పద్మజా తెలిపారు. యూరియా కోసం తిప్పలు పడడం 10 సంవత్సరాల నుండి ఇదే మొదటిసారి అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన యూరియా సకాలంలో అందించకపోతే రైతుల ఆగ్రహాన్ని ప్రభుత్వం చవిచూడక తప్పదని హెచ్చరించారు.

## లోతట్టు ప్రాంతాల ముంపు సమస్యలను పరిష్కరించాలి

**ఆలేరు, ఆగస్టు 29, ప్రభాతవార్త;**



ఆలేరు పట్టణంలోని లోతట్టు ప్రాంతాల ముంపు సమస్యలను పరిష్కరించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్ అన్నారు . శుక్రవారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆలేరు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు ముంపు సమస్యలతో అల్లాడుతున్నారని అన్నారు. కుమ్మరివాడ పెద్దమ్మవాడ, రంగనాయకుల వీధి, సిల్క్‌నగర్, మార్కండేయ కాలనీ, తదితర ప్రాంతాల్లో వర్షపు నీరు చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు అదుగుతున్నాయని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థను వెంటనే సరిచేసి వర్షపునీరు ఇళ్లలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నందగంగేష్, జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డెమాను నరేందర్, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు కంతుల శంకర్, ప్రధానకార్యదర్శి సుంకరి సృజన్ ,ఎలగలా వెంకటేష్ ,ఉపాధ్యక్షుడు సుక్కరాజు , బూత్ అధ్యక్షులు గుర్రం నరసింహులు, సీనియర్ నాయకులు తోట మల్లయ్య ,తోట వెంకటయ్య, కటకం సత్యనారాయణ, పత్తి రాములు, దయ్యాల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

ఎం ఈ ఓ కేతిరెడ్డి రఘురాంరెడ్డి

**మోటకొండూర్ ,ఆగస్టు 29, ప్రభాతవార్త:**



విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలని మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాంరెడ్డి అన్నారు. శుక్రవారం మోటకొండూర్ మండల 69వ ఎస్ జి ఎఫ్ పాఠశాలల స్థాయి క్రీడల యు/14, యు/17 బాల బాలికల సెలక్షన్స్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ లో క్రీడా పోటీలు నిర్వహించారు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భం గా మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటా నికి పూలమాల వేసి 69 వ ఎస్ జి ఎఫ్ పోటీలను మండల విద్యాధి కారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి ప్రారం భించారు ఈ సందర్భంగా ఎం ఈ ఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రతిభ కనబరిచి జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో మోటకొండూర్ మండలా నికి మంచి పేరు తేవాలని అన్నారు. మండల స్థాయిలో సెలెక్ట్ అయిన క్రీడాకారులు జిల్లా స్థాయిపోటీలలో పాల్గొంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాయామ ఉపాధ్యాయులు ఏం గోపాల్, నాతీ మల్లేశం, కే నాగరాజు, రజిత, సీనియర్ ఉపాధ్యాయులు కే రాజగోపాల్, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి జెల్ల పరమేష్ సాయం

**రాజపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన ఆముదాల రమేష్ ఇటీవల మరణించగా కుటుంబానికి శుక్రవారం జెల్ల పరమేష్ యువసేన తరపున 5వేల రూపాయలు ఆర్థిక సాయం 50 కిలోల బియ్యాన్ని అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు జెల్ల కరుణాకర్, కొత్తపల్లి ప్రసాద్, ఒరిగంటి నాగరాజు, రంగ బాల నరసయ్య, ఎండి యాకూబ్ తదితరులు ఉన్నారు.

## హై లేవ ల్ బ్రిడ్జి నిర్మించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో

**ఆలేరు ,ఆగస్టు 29 ,ప్రభాతవార్త :**



ఆలేరు సిద్దిపేట వెళ్లే మధ్య కొలనుపాక బిక్కేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి వెంటనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో బ్రిడ్జి మంజూరైనప్పటికీ నేటి ప్రభుత్వం నిర్మాణ పనులు చేపట్టకపోవడం శోచనీయమన్నారు వర్షాకాలం లో కురుస్తున్న వర్షాలు మూలంగా ఉధృతి పెరిగి ప్రజలకు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో కొలనుపాక గ్రామం జలదిగ్బంధనంలో చిక్కుకుంటుందని అత్యవసర పనులకు కూడా వెళ్లలేని పరిస్థితిలో ఉంటుందని ఆ వేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలన చెప్పుకుంటున్న ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే నిర్మాణం జరగకముందే జరిగిందని వార్తా చానల్లో ప్రసారం చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు ఎన్నోసార్లు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధర్నాలు చేస్తున్న ప్రజల వద్దకు వచ్చి మద్దతు పలికి అధికారంలోకి రాగానే త్వరితగతిన పూర్తి చేస్తానని హామీలు గుప్పించిన శాసనసభ్యులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు గత రెండు రోజులు రాకపోకలు బంద్ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు కావున నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని గ్రామ చుట్టుపక్కల ఉన్న బ్రిడ్జిలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గ్రామంలోకి అడుగుపెట్టనీయమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మి ప్రసాద్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కార్యదర్శి గడ్డం నాగరాజు, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు మాసాపేట రాజు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగా స్వామి, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, ఆరే మల్లేశం, మామిడాల బాల మల్లేశం, మామిడాల భానుచందర్, పైసా రాందాస్, నీలా మురళి, తీరాల శంకర్, కోలా క్రాంతి, మామిడాల ప్రవీణ్, ఎదునూరి భాస్కర్, సొంటెం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల మండల స్థాయి ప్రతినిధులతో సమావేశం

**తుర్కపల్లి, ఆగస్టు 29 ,ప్రభాతవార్త:**



గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 లో భాగంగా తుర్కపల్లి మండలం కు చెందిన ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్లలో అభ్యంతరాలు పరిశీలించిన విషయమై అన్ని రాజకీయ పార్టీల మండల స్థాయి ప్రతినిధు లతో నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లెంకల గీతారెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు

**తుర్కపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్లో శుక్రవారం ధ్యాన్ చంద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శోభారాణి, ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు పల్లె రమేష్ రెడ్డి, ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు, పాల్గొన్నారు.

## అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోండి

**తుర్కపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల , కళాశాల నందు 2025 26 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి నుండి ఇంటర్ వరకు మిగిలిన ఖాళీలకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ శోభారాణి తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు మరిన్ని వివరాల కోసం పాఠశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని తెలిపారు.

# ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ప్రసవాలు జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలి





## - కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:**
ప్రభుత్వ హాస్పిటల్స్ లో ప్రసవాలు జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.శుక్రవారం పట్టణ పరిధిలోని గిరి నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓ పి సేవలు ఎన్ని? మలేరియా, డెంగ్యూ ర్యాపిడ్ టెస్ట్ కిట్ లు ఎన్ని ఉన్నాయి?,సీజనల్ వ్యాధులకు సంబందించి డెంగ్యూ, మలేరియా కేసులు ఏమైనా నమోదు అయినయా? అడిగి తెలుసు కున్నారు. ఏ యన్ సి రిజిస్టర్, ఫార్మసి స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు.అక్కడే ఉన్న ఆశా వర్కర్లని జ్వరం సర్వే చేస్తున్నారా?, డెలివరీలు చేసేటప్పుడు జిజిహెచ్ నందు ఏమైనా సమస్యలు ఏర్పడుతున్నాయా, ప్రభత్వ హాస్పిటల్ లో ఎన్ని సాధారణ డెలివరీలు అయినాయి?అని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాల తనిఖీ సందర్భంగా ఏడవ తరగతిని సందర్శించి వారి మ్యాథ్స్ నోట్ బుక్ ను పరిశీలించారు. అలాగే ప్రతి ఒక్కరిచే ఇంగ్లీష్ చదివించారు. ఏ సబ్జెక్ట్ అయినా అర్థం కాకపోతే టీచర్లను అడగాలని అదేవిధంగా ఒకటికి పది సార్లు ప్రాక్టీస్ చేస్తే ఎక్కువ రోజులు గుర్తు ఉంటుందని విద్యార్థులకు సూచించారు. మధ్యాహ్న భోజనం బాగుంటుందా, టీచర్లు మంచిగా అర్థం అయ్యేలా చెప్పున్నారా, అని అడిగి,తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం ఎక్కువ నమోదయ్యేలా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలని హెడ్ మాస్టర్ ని ఆదేశించారు.తహసిల్దార్ కృష్ణయ్య,మెడికల్ అధికారి శ్యామ్, ప్రధాన ఉపాధ్యాయులు యతిపతిరావు, ఉపాధ్యాయులు నరసింహారావు, స్టాఫ్ నర్స్ నాగమణి, ల్యాబ్ టెక్నిషియన్ సుష్మ, ఏ యన్ ఎం అరుణ, ఆశా వర్కర్స్ తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## వినాయక విగ్రహాల వద్ద అన్నదానం

**జాజిరెడ్డీగూడెం ఆగష్టు 29:ప్రభాత వార్త:**



అర్వపల్లిలోని ముదిరాజ్ కాలనీ భక్తులు ఏర్పాటు చేసిన వినాయక మండపం దగ్గర కట్టెల రాము స్వప్న దంపతులు ప్రత్యేక పూజలు నిర్వ హించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భక్తి శ్రద్ధలతో లంభోదరుడి దర్శించుకొని అన్న ప్రసాదాలు స్వీకరించి అన్నదాతలను ఆశీర్వదించారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**తుంగతుర్తి .ఆగస్టు 29. ప్రభాతవార్త:**
కమ్మనైన అమ్మ భాష తెలుగు భాష అని అట్టి భాష ను కనుమరుగు కాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి తెలుగోడిపై ఉందని శ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ పందిరి మల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యా భారతి పాఠశాలలో తెలుగు భాషకు విశేష కృషి చేసిన గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు మేరకు ఆయన మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవం ఈ సందర్భంగా తెలుగు భాషకు ఉన్న ఔన్న త్యాన్ని వివరించారు. దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు అని చెప్పిన చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా గత మెంతు ఘన కీర్తి కలవోడ అనే వేముల పెల్లి గీతం ఆలపించిన తెలుగువారి రోమాలు నిక్కబడుచుకుంటాయని అన్నారు దేశంలో 22 అధికార భాషలకు గుర్తింపు



కలిగిన భాషలలో తెలుగు భాష ఒకటని అన్నారు అట్టి తెలుగు భాషను కనుమరుగు కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడైన సురేష్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట గోపాల్ లింగమూర్తి. రామచంద్రు ఈరోజీ అంబటి రమేష్. సరిత. అనిత. సునీత. రాధా. మున్ని స్వప్న తోపాటు విద్యార్థినులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ భవనం కట్టారు... ప్రారంభించడం మరిచారు

**–బక్క హేమ్లాతండ గ్రామ పంచాయతీ భవనాన్ని వెంటనే ప్రారంభించాలి**

**నూతనకల్.. ఆగస్టు 29 ప్రభాతవార్త:**



నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రభుత్వం రూ. 20లక్షల వ్యయంతో నిర్మించి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించడాన్ని అధికారులు మరిచారని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మూడ్ నేహ్రు నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బక్క హేమ్లాతండ గ్రామ పంచాయతీ నూతన కార్యాలయంను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ నూతన జిపి భవనం ఎదుట బిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో నిధులు మంజూరై భవనంను అన్ని హంగులతో పనులు పూర్తి చేసి సంవత్సర కాలం దాటిన ప్రారంభించడం లేదన్నారు. ప్రభుత్వం భవనం అందుబాటులో ఉన్న అద్దె భవనంలో నిర్వహించడం సరైంది కాదన్నారు. గతంలో భవనాన్ని ప్రారంభించడానికి ఎమ్మెల్యే మందుల సామేల్ రెండు సార్లు తేదీలను నిర్ణయించినప్పటికి స్థానిక కాంగ్రెస్ నాయకులు అడ్డుకొని ప్రారంభోత్సవాన్ని నిలిపివేసినట్లు ఆరోపించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తునందున ప్రజల సౌకర్యార్థం నూతన భవనం ప్రారంభించేలా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో గ్రామస్తులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో, ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు గుగులోతు వస్రాం నాయక్, బిఆర్ఎస్ నాయకులు పాతులోతు లింగా నాయక్, గుగులోతు నాగరాజు నాయక్, సోషల్ మీడియా మండల కోఆర్డీనేటర్ పాతులోతు నాగు నాయక్, గుగులోతు శంకర్ నాయక్, గుగులోతు గాంగ్యా నాయక్, గుగులోతు నర్సింగ్ నాయక్, గుగులోతు నాగు, నవీన్ నాయక్, విష్ణుతదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలలో కుంకుమార్చన

**తిరుమలగిరి ఆగస్టు 29 ప్రభాతవార్త:**
గణేష్ నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో మరియు మున్సిపాలిటీ కేంద్రంలో భక్తులు ఏర్పాటుచేసిన వినాయకుని మండపాల వద్ద మూడవరోజు వినాయకునికి భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు దాంట్లో భాగంగా ఈ నెలలో చివరి శుక్రవారం సందర్భంగా మహిళలు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు తెలంగాణ చౌరస్తా సమీపాన ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద మహిళలు కుంకుమార్చన



కార్యక్రమం నిర్వ హించారు ఈ కుంకుమార్చనకు పూజారులు ప్రత్యేకంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహ కులు రాపాక సోమేష్, గజ్జి ఉపేం దర్, గబ్బెట సంపత్,ఏ టు జెడ్ వీరప్రసాద్, వెంకన్న, పసుపర్తి సత్యనారాయణ, తాడిచెట్టు రమేష్ నిర్వాహకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కరపత్రం ఆవిష్కరణ

**మోతె ఆగస్టు 29 ప్రభాత వార్త**



మండల పరిధిలోని రావిపహాడ్ పాఠశాలల్లో శుక్రవారం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఆమృతారెడ్డి టి జీ సీపీ ఎస్ ఈ యు ఆత్మగౌరవ సభ పోస్టర్ ఆవిష్కరించారు. సెప్టెంబర్ 1న జరగబోయే పాత పెన్షన్ సాధన సభకు ఓ పి ఎస్ ఉపాధ్యాయులు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతు న్నామన్నారు.ప్రభుత్వం గత ఎన్నికల్లో సిపిఎస్ రద్దు చేస్తామని, మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం వెంటనే కార్యాచరణ ప్రారంభించాలని కోరారు. ఈ సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి, ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగులందరూ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ నాయకపు పరమేష్, మండల కార్యదర్శులు వెంకటనారాయణ, నరసింహారెడ్డి,రాంబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## అర్హతలు లేకుండా నకిలీ వైద్యం చేస్తే కఠిన చర్యలు

**–జిల్లా వైద్యాధికారి డాక్టర్ పి చంద్రశేఖర్**

**సూర్యాపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:**
అర్హతలు లేకుండా నకిలీ వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పి చంద్రశేఖర్ హెచ్చరించారు. గతంలో వైద్యాధికారులు చేసిన తనిఖీలలో భాగంగా అర్హత లేకుండా కోదాడ పట్టణంలో లక్ష్మీ నవీన్ హాస్పిటల్ లో ఎండి పిజీషియన్ పి నవీన్ కుమార్ నకిలీ వైద్యం చేస్తున్నట్లు గుర్తించడం జరిగిందని, పలుమార్లు నోటీసు అందజేసిన ఎలాంటి స్పందన లేకపోవడంతో నేటికీ అలాగే నకిలీ వైద్యం చేస్తున్నట్లు గుర్తించి, శుక్రవారం జిల్లా వైద్యాధికారి నవీన్ లక్ష్మీ నవీన్ హాస్పిటల్ ను సీజ్ చేసి మూసి వేయడం జరిగిందని, అలాగే హాస్పిటల్ రిజిస్ట్రేషన్ ను తక్షణం రద్దు చేస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి ప్రకటించారు.



## మండలంలో పూర్తయిన ఓటర్ జాబితా

**తిరుమలగిరి ఆగస్టు 29 ప్రభాతవార్త:**
తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో పురుషులు మరియు స్త్రీల ఓట్ల జాబితా పూర్తయిందని ఎంపీడీవో తెలిపారు గ్రామాల వారిగా స్త్రీల పురుషుల ఓటర్లు ఈ విధంగా ఉన్నాయి.బండ్లపల్లి మొత్తం 883. చింతలకుంట తండా మొత్తం. 293.గుండెపురి మొత్తం 1147. జలాల్పురం మొత్తం. 1337.కన్నా రెడ్డి కుంట తండా పురుషుడు.306. స్త్రీలు 300. మొత్తం. 606. కోకియా నాయక్ తండా మొత్తం 650.కోటియా నాయక్ తండ మొత్తం 421.మామిడాల మొత్తం .1223.మరికుంట తండా మొత్తం .885.మొండి చింత తండా మొత్తం 345.రాఘవపురం. మొత్తం.537. రాజా నాయక్ తండ మొత్తం. 618. సిద్ధి సముద్రం మొత్తం .428.తాటిపాముల మొత్తం. 2994.తొండ మొత్తం.3287. వెలిశాల మొత్తం. 2143.తిరుమలగిరి మండలంలోని మొత్తం మండలంలో పురు షులు స్త్రీలను మొత్తం కలుపుకొని. 17799. నమోదు అయ్యాదని ఆయన తెలిపారు. మండలంలో వివిధ గ్రామాల వారిగా ఓటర్ జాబితా ఈ విధంగా తయారయింది ఏదైనా అభ్యంతరాలు ఉంటే నేడు జరిగే ఎంపీడీవో కార్యాలయంలో సమావేశానికి హాజరై అభ్యంతరాలు చెప్పవచ్చని ఆయన అన్నారు.

# బత్తాయి రైతుల సమస్యల పరిష్కారాని కి కృషి చేస్తా

### తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

**నిడమనూరు ప్రభాతవార్త ఆగష్టు 29** బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా లోని నిడమనూరు మండలంలో గుంటుపల్లి, ఎర్రబెల్లి గ్రామాల్లో రైతు కమిటీ బృందం బత్తాయి తోటలను సందర్శించి రైతులతో మాట్లాడి బత్తాయి సాగులో గల సమస్యలు తెలుసుకున్నారు. బత్తాయి రైతులను పలు సమస్యలను చైర్మన్ కోదండ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు నాణ్యమైన బత్తాయి మొక్కలు లభ్యం అవడం లేదని, బత్తాయి తోటలకు బిందు సేద్య పరికరాలు రాయితీ లో రావడంలేదని చెప్పారు. బత్తాయి తోటలో వడపు ( కాయ రాయడం ) మంగు, పల్లాకు, ఒంటి చీడపీడలు తెగులు ఉన్నాయని ఎన్ని క్రిమిసంహారక మందులు పిచికారి చేసిన నివారించలేకపోతున్నామని వివ రించారు. బత్తాయిలో దళారీ వ్యవస్థ వల్ల, మార్కెటింగ్ వ్యవస్థ సక్ర మంగా లేకపోవడం వల్ల రైతులకు మద్దతు ధర గిట్టుబాటు ధర లేక నష్ట పోతున్నారు. తిరుపతి చిని, నిమ్మ పరిశోధన స్థానం తెచ్చుకున్న మొక్కలు నాణ్యంగా లేవని కాయ పరిమాణం కాకముందే రాలిపోతున్నాయని, మొక్కలను పరిశీలించి, పరీక్ష చేసి తాగిన నష్టపరిహారం ఇప్పించాలని రైతులు కోరారు. రైతుల సమస్యలు విని కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ శనివారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్లో సమీక్ష సమావేశం నిర్వహించి నివేదికను ప్రభుత్వానికి అందజేసి బత్తాయి రైతులు సమస్యలకు



తగు పరిష్కా మార్గాలను చూపి, అందించే దిశలో ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యులు సునీల్, జాయింట్ డైరెక్టర్ బాబు, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి సుభాషిని, మండల తహసిల్దార్ జంగాల కృష్ణయ్య, వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు సరిత, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మాజీ మార్కెట్ చైర్మన్ నూకల వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మండల అధికారి ముని కృష్ణయ్య, ఉద్యానవన అధికారులు అనంతరెడ్డి, మురళి, రిషిత, శ్వేత, సాగర్ నసీమా, రైతులు సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్ నందికొండ మట్టా రెడ్డి,మెరుగు శ్రీనివాస్, పాషా, సైయ్య చారి, కృష్ణ, యాదగిరి మొలక, శ్రీనివాస్ రెడ్డి ఏ ఈ ఓ మహేష్ , బత్తాయి రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన డీఈవో

**చిట్యాల రూరల్, ఆగష్టు 29, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల, ఎలికట్టె గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఎలికట్టె ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి (డీఈవో) బొల్లారం భిక్షపతి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉరుమడ్ల జడ్పీ హైస్కూల్‌లో గణితం, హిందీ, సైన్స్ సబ్జెక్టులలో విద్యార్థుల ప్రగతిని పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రతి ఉపాధ్యాయుడు తన సబ్జెక్టులో విద్యార్థుల ప్రతిభను వెలికితీయాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ఎలికట్టె ప్రాథమిక పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు చెప్పారు. అనంతరం ఉన్నత పాఠశాలను సందర్శించి, ఉపాధ్యాయుల డైరీలు, పీరియడ్ ప్లాన్‌లను పరిశీలించారు. విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. మండలంలోని ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, నర్సింహా, శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలుగు వాడుక భాషకు ఆద్యుడు గిడుగు రామమూర్తి

### ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్

**చిట్యాల రూరల్, ఆగష్టు 29, ప్రభాతవార్త :** తెలుగు వాడుక భాషకు ఆద్యుడు గిడుగు రామమూర్తి పంతులని, ఆయన అందించిన సేవలు మరువలేనివని ఎస్ వీఎం పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ అన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ (ఎస్ వీఎం) పాఠశాలలో శుక్రవారం తెలుగుభాషా దినోత్సవం, తెలుగు వ్యవహార భాష ఉద్యమకర్త గిడుగు రామమూర్తి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గిడుగు చిత్రపటం వద్ద పూలు వేసి అంజలి ఘటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని భాషలు నేర్చుకున్నా తల్లి భాషను మరువకూడదని చెప్పారు. తెలుగు గ్రాంథికం కాకుండా సరళమైన భాషగా మారేలా ఉద్యమించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తెలుగు భాష అభివృద్ధికి గిడుగు రామమూర్తి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.



గిడుగు రామమూర్తి ప్రత్యేకతలను విద్యార్థులకు వివరించారు. అందరూ తెలుగు భాషను చక్కగా నేర్చుకోవాలని, భాష వారసత్వాన్ని తర్వాతి తరాలకు పదిలంగా అందించాలని సూచించారు. తెలుగు ఉపాధ్యాయురాలు బొడిగె రాణి అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల వేణు, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి, కోనేటి యాదగిరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లను సమన్వయంతో ఏర్పాటు చేయాలి

**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 29:** గణేష్ నిమజ్జన ఏర్పాట్లను అనుముల మండలంలోని ఆలీనగర్ ఎడమ కాలువ వద్ద అన్ని శాఖల అధికారులు సమ న్వయం తో పనిచేసి పకడ్బందీగా నిర్వహించాలని మిర్యాలగూడ



సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు సూచించారు. శుక్రవారం 14వ మైలు ఎడమ కాలువను వారు పరిశీలించి అనంతరం మాట్లాడుతూ గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులకు తగు సూచనలు చేశారు. సమన్వయంతో పనిచేసి శాంతియుతంగా నిమజ్జనం జరిపించాలని ఆదేశించారు. వారి వెంట హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎంపీడీవో సుజాత, ఎస్సై సాయి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## చిన్న వెంకటరెడ్డి మరణం సమాజానికి తీరని లోటు ..

### మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ..

**నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 29 :** ప్రముఖ విద్యావేత్త, స్వతంత్ర సమరయోధుడు, సామాజికవేత్త కొండకిందించిన వెంకట్ రెడ్డి మృతి సమాజానికి తీరని లోటని మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక చిన్న వెంకట రెడ్డి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కొండకింది చిన్న వెంకటరెడ్డి దశ దినకర్మ లో పాల్గొని మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కరరావు, కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మాట్లాడుతూ చిన వెంకట్ రెడ్డి మరణం తీరనిలోటన్నారు. ఎన్నో సామాజిక కార్యక్రమాల్లో, పాలుపంచుకున్నారని, విద్యావేత్తగా, సాహితి అభిలాషకుడిగా ఎనలేని సేవలందించారని అన్నారు. కార్యక్రమంలో అభిమన్యు శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, దేప వెంకటరెడ్డి, మారగోని గణేష్, రావుల శ్రీనివాస్ రెడ్డి, బడుపుల శంకర్, నాగుల నరసింహా, బొమ్మరబోయన నాగార్జున, గాదె వివేక్ రెడ్డి, మెందు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు వెంట ఉన్నారు.

## ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు అండగా ఉంటా

### ముఖ్యమంత్రితో మరోసారి మాట్లాడుతాను
### నన్ను నమ్మండి మంచి రేటు ఇప్పించేందుకు కృషి చేస్తాను
### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**చౌటుప్పల్, ఆగస్టు 29 ప్రభాతవా** ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు తాను అండగా నిలబడతానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భరోసా కల్పించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో ట్రిబుల్ ఆర్ భూ నిర్వా సితులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కలిసి తమ ఇబ్బందులను వివరించి తమను ఆదుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం, నాయకులు పరిశ్రమల యాజమాన్యాలతో కుమ్మక్కై ట్రిబుల్ ఆర్ అలై న్మెంట్ ను మార్చారన్నారు. ఆనాటి రాజకీయ నాయకులు తప్పులు చేసి తమకు ఏమీ తెలియదు అన్నట్లుగా మీతో కలిసి ధర్నాలు చేయిస్తున్నారు గత ప్రభుత్వం దివిస్ తో కుమ్మకయిందని ఎమ్మెల్యే ఆరోపించారు. మీకు నాయ్యం జరగాలనేదే నా కోరిక,మంచి రేటు ఇపించే ప్రయత్నం చేస్తానన్నారు. భూముల సేకరణ ప్రాసెస్ ఎంతవరకు వచ్చిందని ఫోన్లో అధికారులను అడిగి తెలుసుకొని కొన్ని రోజుల వరకు తాత్కాలికంగా ప్రాసెస్ ను ఆపండని అధికారులకు సూచించారు. మరొక సారి అలైన్ మెంట్ గురించి అధికారులుతో చర్చిస్తానని, రేపు అసెంబ్లీలో ముఖ్యమంత్రి తో మాట్లాడి మీ సమస్యను తెలియజేస్తానని బాధితులకు హామీ ఇచ్చారు.ఒక పార్టీకి కాదు, నేను మునుగొడు ప్రజలందరికి ఎమ్మెల్యే నని, నేను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చాను, రైతుల బాధలు నాకు తెలుసన్నారు. నాపై నమ్మకం ఉంచండి మీకు న్యాయం జరిగే వరకు తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, నాయకులు వెన్ రెడ్డి రాజు, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, వెలగ రాజశేఖర్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్, ఎండి హన్ను, బత్తుల విప్లవ్ కుమార్, మొగుదాల రమేష్, సందగళ్ళ సతీష్, బోయ దేవేందర్, సుర్వి నరసింహా, షేక్ జానీ, ఆవుల యేసు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు, ఇంకుడు గుంతలపై సమీక్ష .. జెడ్పి సీఈవో శోభారాణి

*చౌటుప్పల్, ఆగస్టు 29 ప్రభాతవా*




గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎన్ శోభారాణి తెలిపారు. చౌటుప్పల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం జెడ్పి సీఈవో శోభ రాణి పంచాయత్ సెక్రటరీలు, ఈజీఎస్ సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేసి పనుల జాతర, ఇంకుడు గుంతలు, ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణం పై సమీక్ష చేసి పలు ఆదేశాలను జారీ చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సందీప్ కుమార్, ఎంపీఓ ఊట్కూరు అంజిరెడ్డి, ఏపీవో ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా సమావేశం అనంతరం సీఈఓ మండలం లోని తూప్రాన్ పేట గ్రామ హాస్టల్ లో నిద్ర చేయడం కోసం వెళ్ళినారు.

## యూరియాను అందించే బాధ్యత కేంద్రానిదే......బుర్ర శేఖర్

*మర్రిగూడ,29ఆగస్టు,ప్రభాతవార్త:*

యూరియాను అందించే బాధ్యత కేంద్రానిదేనని,యూరియా కొరత లేకుండా తక్షణం రాష్ట్ర కోటాను విడుదల చేయాలని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర శేఖర్ డిమాండ్ చేశారు.శుక్రవారం తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులుకు మెమొరాండం అందించారు.ఈ కార్యక్రమానికి శేఖర్ ముఖ్య అతిథిగాపాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ ఉన్నారని, వ్యవసాయ రంగంపై నిర్లక్ష్యధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.రైతులకు ప్రస్తుతం యూరియా ఎంతో అవసరమని,ఆరుగాలం కష్టపడి పండిద్దామన్న పంటకు సరైన ఎరువు యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.తక్షణచర్యలు తీసుకొని వ్యవసాయపరపతి సంఘాలతో రైతులకు సరిపడా అడుగుమందు,యూరియాలను నిల్వ ఉంచాలని,ప్రతిరైతుకు సరిపడా అందించాలని డిమాండ్ చేశారు.మరోవైపు అధికారుల వైఫల్యంకారణంగా ప్రైవేటు వ్యక్తులు యూరియాను బ్లాక్‌మార్కెట్‌కు తరలించి అధిక ధరలకు అమ్ముతున్నారని ఆరోపించారు.రైతులు గత్యంతరంలేక ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించాల్సి వస్తుందని,ఇకనైనా కేంద్రప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అడుగు మందులు నిల్వ ఉంచి రైతులకు సబ్సిడీపై ఎరువులు అందించాలని సూచించారు. ఇటీవల కురిసిన భారీవర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఈదులకంటి భిక్షం డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యకాస మండల కార్యదర్శి జక్కల అంజయ్య, అధ్యక్షుడు జిట్టా బాలకృష్ణ,అబ్బనగోని కృష్ణయ్య,కర్నాటి అంజయ్య,నజీన్,కొట్టం యాదయ్య, మాదగోని నరసింహ,తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కరించాలి

*మోత్కూర్ ఆగస్టు 29 ప్రభాతవార్త*

గ్రామాలలో సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట్ నర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారంసిపిఎం పోరుబాటలో భాగంగా మోత్కూర్ తాసిల్దార్ కార్యాలయం



ముందు ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు దెబ్బతిన్నాయని అనేకమంది ఇండ్లు కూలి నిరాశలు అయ్యారని ఇప్పటికి శిథిలావస్థకు చెందిన ఇండ్లలో పేదలు జీవనం కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు తక్షణమే దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేపట్టి ఇండ్లు కూలి నిరాశలైన పేదలకు గుర్తించి ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పైళ్ల యాదిరెడ్డి, రాచకొండ రాములమ్మ దడిపల్లి ప్రభాకర్ కురుమేటి యాదయ్య కొంపెల్లి గంగయ్య కొంపెల్లి ముత్తమ్మ పానుగుల రమేష్ పిట్టల చంద్రయ్య, వెండి యాదగిరి మెతుకు అంజయ్య కొంపెల్లి గంగయ్య,కందుకూరి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## వెంకట రామమూర్తి సేవలు మరువలేనివి

*మోత్కూర్ ఆగస్టు 29 ప్రభాతవార్త*

గ్రాంధిక భాషలో ఉన్నతెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చి తెలుగు భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి సేవలు చిరస్మరణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద గిడుగు వెంకట రామమూర్తి 162 వ జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలుగు భాషను భాస్య ప్రపంచానికి చాటి చెప్పిన ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షుడు శివార్ల శ్రీనివాస్ యాదవ్, స్థానిక నాయకులు చేతరాశి వెంకన్న, శ్రీరామ్ మురళి కృష్ణ , కూతాడి అంజయ్య , బోడ భాస్కర్, చిలకమర్రి రాకేష్ , కే జనార్ధన్, ఎర్రవెల్లి మహేష్, దేవసరి స్వామి తదితరులు పాల్గొన్నారు



## ఎయిమ్స్ లో ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు

*బీబీనగర్, ఆగస్టు 29 ప్రభాతవార్త:*

బీబీనగర్ ఎయిమ్స్ లో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అహెంతం శాంతా సింగ్,డీన్ ప్రొఫెసర్ డాక్టర్ నితిన్ అశోక్ జాన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అభిషేక్ జగదీష్ చంద్ర అరోరా ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చందు జన్మదిన సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సి మృదుల, డాక్టర్ కళ్యాణి , డాక్టర్ అపర్ణ వర్మ, డాక్టర్ గోవింద్ కెఎన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. విద్యార్థులు ఫిట్‌నెస్‌ను విద్యావేత్తలతో సమతుల్యం చేసుకోవడానికి ప్రేరేపించారు. ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ, స్కిప్పింగ్, పుష్అప్‌లు, వాల్‌చైర్ ఛాలెంజ్ మరియు టగ్ ఆఫ్ వార్ వంటి ఆకర్షణీయమైన కార్యకలాపాల శ్రేణి ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని కలిగించింది. అదనంగా, డాక్టర్ వై. సాయిలు చేసిన యోగా ప్రదర్శన ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడంలో ఆరోగ్యం పాత్రను



వివరించారు.రోజువారీ జీవితంలో ఫిట్‌నెస్, క్రమశిక్షణ మరియు జట్టుకృషి స్ఫూర్తిని స్వీకరించాలనే సందేశంతో వేడుక ముగిసింది.ఈ కార్యక్రమంలో జాతీయ క్రీడా దినోత్సవ కమిటీ సభ్యులు డాక్టర్ శ్యామ సుందర్, డాక్టర్ విజయ్, డాక్టర్ రేఖ, శ్రీ శరవణన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యార్థులు ఇంగ్లీషులో ముందంజలో ఉండాలి.

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ .

*సూర్యాపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:*

సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ టీచర్లు తో విద్యార్థులు ఇంగ్లీషు చదవడం, రాయడం, మాట్లాడడం మార్చి 2025 పదవ తరగతి ఫలితాల్లో ఇంగ్లీష్ సబ్జెక్టు పై వచ్చిన మార్కుల పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ప్రైమరీ స్కూల్ నుంచే విద్యార్థులకు ఇంగ్లీష్ పై భయం పోగొట్టి ఇంగ్లీష్ పై నెల టెక్స్ట్ బుక్స్ చదివి పద్ధతి ప్రతి పాఠశాలలో రాని



విద పరంగా రిజల్ట్ ఉండాలని. ఇంగ్లీష్ నేర్పించే బాధ్ నాణ్యత గల విద్య ముందు హాసూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమా వేశ మందిరంలో జిల్లాలోని ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ టీచర్లు తో విద్యా ర్థులు ఇంగ్లీషు చదవడం, రాయడం, మాట్లాడడం మార్చి 2025 పదవ తరగతి ఫలితాల్లో ఇంగ్లీష్ సబ్జెక్టు పై వచ్చిన మార్కుల పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ప్రైమరీ స్కూల్ నుంచే విద్యార్థులకు ఇంగ్లీష్ పై భయం పోగొట్టి ఇంగ్లీష్ పై ఇష్టం ఏర్పాటు చేయాలని, ప్రతి ఉపాధ్యా యుడు క్లాసులో ఇంగ్లీషులోనే మాట్లాడాలని, మొదట ఇంగ్లీషులో రీడింగ్, తరువాత రాయటం తదుపరి గ్రామర్ ద్వారా ఇంగ్లీష్ నేర్పించాలని, ఫ్రెండ్లీ టీచింగ్, ఆడియో వీడియో ద్వారా ఇంగ్లీష్ నేర్పించవచ్చని, ఇంగ్లీషులో 60 రోజుల ప్రణాళిక అమలు చేయాలని చెప్పారు. మొదటి నెల టెక్స్ట్ బుక్స్ చదివించాలని, రెండవ నెల ఇంగ్లీషు చూచి రాయడం, రోజు ఐదు పదాలు నేర్పించాలని ఈ పద్ధతి ప్రతి పాఠశాలలో అమలు కావాలని, అక్టోబర్ 29 నాటికి జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఇంగ్లీషు చదవడం, రాయడం రాని వి టద్యార్థులు ఉండకూడదని, లాంగ్వేజ్ పరంగా రిజల్ట్స్ లో ముందు ఉండాలని అన్నారు.సమాజంలో మార్పు తీసుకుని రాగలిగే వారు ఉపాధ్యాయులు మాత్రమే అని, రోజు ఇంగ్లీష్ నేర్చుకుంటే అదే వస్తుందని, ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ నేర్పించే బాధ్యత మీరు తీసుకోవాలని, అది మీ వల్లనే అవుతుందని ఉపాధ్యాయులు నాణ్యత గల విద్య అందించి రాష్ట్రంలో సూర్యాపేట జిల్లాను ముందు వరుసలో ఉంచాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, కోఆర్డినేటర్లు శ్రావణ్ కుమార్, రాంబాబు, పూలమ్మ,అధికారులు, సిబ్బంది, హాజరయ్యారు.

## గణేష్ ఉత్సవాల్లో విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు.

### ప్రజల శ్రేయసు కొరకు నిరంతరం శ్రమిస్తాం.

### పట్టణ సీఐ వెంకటయ్య.

*సూర్యాపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:*

గణేష్ ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జనం వరకు, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని సూర్యాపేట పట్టణ సీఐ వెంకటయ్య సూచించారు.సూర్యాపేటలో గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తన సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.ఇందులో భాగంగా అత్యధిక సార్లు మద్యం సేవించి పట్టుబడిన వారిని ఈరోజు స్థానిక పోలీస్ స్టేషన్కు పిలిపించి సీఐ కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ. గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. మద్యం సేవించి మద్యం మత్తులో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని తెలిపారు.అదేవిధంగా ఊరేగింపుల సమయంలో భక్తి గీతాలు, శాంతి సందేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మాత్రమే నిర్వహించే విధంగా ప్రతి ఒక్కరు తన వంతు బాధ్యత వహించాలని సూచించారు. ఇతర మతస్తుల మనో భావాలను దెబ్బతీయకుండా, సోదరభావంతో పరస్పర గౌరవంతో ఉత్సవాలు జరపాలని సూచించారు. . ఇతరులను రెచ్చగొట్టే ప్రసంగాలు, నినాదాలు, పాటలు, వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు అత్యధిక సార్లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ 32 మందికి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు.



# కలెక్టరేట్ భవనాన్ని పూర్తి చేయాలి

**లతీఫ్ సాబ్ గుట్ట బ్రహ్మంగారి గుట్ట ఘాట్ రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలి**

**రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్లగొండ ప్రతినిధి, ఆగస్టు 29 : ప్రభాతవార్త



నల్గొండ కొత్త కలెక్టర్ కార్యాలయ భవనం గ్రౌండ్ ఫ్లోర్ ను డిసెంబర్ లోగా, మొత్తం భవనాన్ని వచ్చే సంవత్సరం జూన్ 2 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. శుక్రవారం ఆయన పాత కలెక్టర్ కార్యాలయం వెనక వైపు నిర్మిస్తున్న నూతన కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 82 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు అంతస్తులతో నిర్మిస్తున్న ఈ భవనంలో పూర్తిగా రెవెన్యూ విభాగం, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ల ఛాంబర్లు, మంత్రి ఛాంబర్, ఉండేలా ఏర్పాటు చేయాలని, పాత కలెక్టర్ కార్యాలయంలో పూర్తిగా జిల్లాలోని అన్ని శాఖల అధిపతుల కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, ఇందుకుగాను పాత కలెక్టర్ కార్యాలయాన్ని పూర్తిగా ఆధునీకరించాలని ఆదేశాలు జారీ చేశారు. కొత్త కలెక్టర్ కార్యాలయంలో మీటింగ్ హాల్ ను ఫాల్ సీలింగ్,ఎల్ ఈ డి స్క్రీన్లు, అన్ని సౌకర్యాలతో తో నిర్మించాలని చెప్పారు. కొత్త కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ అంచనాలను ఎట్టి పరిస్థితులలో మార్చకూడదని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. గ్రౌండ్ ఫ్లోర్ ను డిసెంబర్ నాటికి పూర్తి చేసి ఇవ్వాలని, కార్యాలయ భవనం మొత్తాన్ని జూన్ 2 నాటికి పూర్తి చేసి అప్పగించాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. భవన నిర్మాణ పనులు, నాణ్యత పై ప్రత్యేక దృష్టి నిలపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కోరారు. నల్గొండ కొత్త కలెక్టర్ కార్యాలయ నిర్మాణం ఆయా జిల్లాలలో ఉన్న సమీకృత జిల్లా అధికారుల కార్యాలయాల భవనాల కన్నా బాగుండాలని అన్నారు. ఈ కార్యాలయం మొత్తం పూర్తయితే బయట ఉన్న డిఈఓ, డిఎంహెచ్ఓ కార్యాలయాలను ఇక్కడికి తీసుకురావడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి బ్రహ్మంగారి గుట్ట, లతీఫ్ సాబ్ దర్గా గుట్టలపై నిర్మిస్తున్న ఘాట్ రోడ్ల నిర్మాణ పనులపై ఆర్ అండ్ బి అధికారులతో సమీక్షి ంచారు. రెండు గుట్టలపై నిర్మిస్తున్న ఘాట్ రోడ్లకు సంబంధించి ఇప్పటివరకు 5 కిలోమీటర్ల రోడ్డు పూర్తయిందని ఆర్ అండ్ బి అధికారులు మంత్రికి తెలిపారు. సాధ్యమైనంత త్వరగా



ఘాట్ రోడ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్ అండ్ బి సూపరింటిండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి , నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, కాంట్రాక్టర్ రామ్ ప్రసాద్, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.



## అర్హతలు లేకుండా నకిలీ వైద్యం చేస్తే కఠిన చర్యలు

కోదాడ ఆగస్టు 29 : ప్రభాతవార్త

అర్హతలు లేకుండా నకిలీ వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకొనున్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ పి చంద్రశేఖర్ హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలో వైద్యశాలలలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా గతంలో అర్హత లేకుండా కోదాడ పట్టణంలో లక్షీ ్మ నవీన్ హాస్పిటల్ లో ఎండి పిజీషియన్ పి నవీన్ కుమార్ నకిలీ వైద్యం చేస్తున్నట్లు గుర్తించడం జరిగిందని, పలుమార్లు నోటీసు అందజేసిన ఎలాంటి స్పందన లేకపోవడంతో నేటికీ అలాగే నకిలీ వైద్యం చేస్తున్నట్లు గుర్తించి హాస్పిటల్ ను సీజ్ చేసి మూసి వేయడం జరిగిందని, అలాగే హాస్పిటల్ రిజిస్ట్రేషన్ ను తక్షణం రద్దు చేస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వైద్యశాలలు, ల్యాబ్ లు, మెడికల్ షాపులు నిర్వహించినట్లయితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకొనున్నట్లు హెచ్చరించారు.

## అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం ..

**కాళేశ్వరం నివేదిక అసెంబ్లీలో పెడితే మాకేం ఇబ్బంది లేదు**

**వరదలు, రైతుల సమస్యలపై జిల్లా మంత్రులకు సోయి లేదు**

**మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి**

నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 29 :



ఈనెల 30వ తేదీ నుంచి జరగనున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ సమావేశం నేపథ్యంలో ప్రజలు బీఆర్ఎస్ తలుపు తడుతున్నారని, ఉద్యోగులు భృతి కోసం, నిరుద్యోగులు జాబ్ క్యాలండర్ కోసం, విద్యార్థినులు స్కూటీల కోసం, రైతులు రుణమాఫీ, రైతు భరోసా, యూరియా, కరెంటు కోతలపై మమ్ములను అసెంబ్లీలో అడగమని కోరుతున్నారన్నారు. వరదలపై ప్రభుత్వానికి సోయి లేదని, సీఎం పాత పద్ధతుల్లోనే రోత మాటలు మాట్లాడుతున్నారని సరూపించారు. మంత్రులకు రివ్యూ చేయాలనే సోయి లేదనీ, గోదావరి, కృష్ణాలో వందలాది వందల టిఎంసిల నీరు సముద్రంలో కలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయ సముద్రం రిజర్వాయర్లలో నీరు లేదని, జిల్లా మంత్రికి ఇప్పటికీ సోయి లేదన్నారు. ఓ వైపు భారీ వర్షాలు, మరోవైపు యూరియా కోసం రైతుల పడిగాపులు కాస్తున్నారన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని,కాళేశ్వరం నివేదిక అసెంబ్లీలో పెడితే మాకేం ఇబ్బంది లేదని, ఒరిజినల్ నివేదికను బహిరంగ పర్చాలని మేము కూడా డిమాండ్ చేస్తున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ మోసం బైట పడటంతో మరో డ్రామాకు తెర తీస్తుందని, హైకోర్టు మూడు నెలల టైమ్ ఇస్తే రెండు నెలలు నిద్రపోయి ఇప్పుడు హడావుడి చేస్తుందన్నారు. ఎన్నికల కమిషన్ దుర్మార్గంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఓ వైపు వర్షాలు, వరదలు వస్తుంటే సమగ్రంగా లేని ఓటర్ లిస్ట్ లను పెట్టి గందరగోళం చేస్తున్నారని అన్ని ఓటర్ లిస్టు గ్రామాల్లో బహిరంగపరిచి అన్ని అభ్యతరాలను పరిగణనలోకి డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కరరావు, పార్టీ నాయకులు ఉన్నారు.

## మామను హతమార్చిన కోడలికి, ప్రియుడికి జీవిత ఖైదు, జరిమా..

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 29 :

ప్రియుడితో కలిసి మామను హతమార్చిన కోడలికి జీవిత ఖైదీలతో పాటు జరిమానా విధిస్తూ జిల్లా నాలుగవ అదనపు జడ్జి, మహిళా కోర్టు తీర్పు పిలువరించినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. నకిరేకల్ మండలం పాలెం గ్రామానికి చెందిన బొబ్బిలి పద్మ అదే గ్రామానికి చెందిన ఆవుల వేణుతో పరిచయం ఏర్పడి అక్రమ సంబంధం కొనసాగిస్తూ తేది 3 ఆగస్టు 2017న ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో వీరిద్దరూ కలిసి ఉన్నారు. బావి వద్ద నుండి మధ్యానం అన్నం తినడం కొరకు వచ్చిన పద్మ మామ భిక్షమయ్య వీరిద్దరు కలిసి ఉన్నది చూసి తన కుమారుడికి ఇట్టి విషయం గురించి చెపుతానని అనగా ఇద్దరు కలిసి హత్య చేసి మద్యం సేవించి కింద పడిపోయి తలకు బలమైన గాయం తలిగి చనిపోయాడని చిత్రీకరించి తన భర్త లింగయ్యకు పద్మ తెలిపింది. ఈ విషయం పై పోస్ట్ మార్టంలో కొట్టి హత్య చేయడం జరిగిందని తేలడంతో అసలు విషయం ఒప్పుకున్న నిందితులపైన నకిరేకల్ పోలీస్ స్టేషన్ లో 2017లో కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జ్ దాఖలు చేయగా శుక్రవారం నల్లగొండ నాలుగవ అదనపు జిల్లా జడ్జి, ఉమెన్స్ కోర్టు నిందితులకు జీవిత ఖైదు జరిమాన విధిస్తూ తీర్పు వెలువడించిందని తెలిపారు.ఈ కేసులో సరైన ఆధారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ దాఖలు చేసి నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారులు సీఐ కె.సుబ్బ రామిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వై.సీనయ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకట రమణ రెడ్డి, అలాగే నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో ప్రాసిక్యూషన్ కి సహకరించిన నకిరేకల్ సీఐ ఎన్.వెంకటేష్ సీడీఓలు, ఎన్.వెంకటేశ్వర్లు, ఎ.సుధాకర్, కోర్ట్ లైజెనింగ్ అధికారులు నరేందర్, మల్లికార్జున్ లని జిల్లా ఎస్పీ అభినందించారు.

## ముసాయిదా ఓటర్ జాబితా పోలింగ్ కేంద్రాలపై 30లోగా అభ్యంతరాలు తెలపాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా రూపొందించి ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా, ముసాయిదా పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 30 లోగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నీ రాజకీయ పక్షాల ప్రతినిధులతో కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో గ్రామపంచాయతీ వార్డుల వారీగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా తయారీ, ప్రచురణ, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ పై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమా వేశం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 28 న సంబంధిత ఎంపీడీవోల ద్వారా మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాలు, ముసాయిదా ఓటరు జాబితా ప్రచు రించడం జరిగిందని, ఈ ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబి తాలపై రాజకీయ పార్టీలు అభ్యం తరాలను ఈ నెల 28 నుండి 30 వరకు సమర్పించవచ్చుని, వచ్చిన అభ్యం తరాలను ఈనెల 31న పరిశీలించి, పరిష్కరించడం జరుగుతుం దన్నారు. తుది ఓటరు జాబితాను సెప్టెంబర్ 2న ప్రకటించడం జరుగు తుందని తెలి పారు. ఈ నెల 30న ఎంపీడీవోల ద్వా రా మండల స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగు తుందని అన్నారు. తుది ఓటరు జాబితా రూప కల్పనకు రాజకీయ పార్టీలు సహక రించాలని కోరారు. నల్గొండ జిల్లాలో 869 గ్రామ పంచా యతీలు ఉండగా, 7494 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం 10 లక్షల 73,506 మంది ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో 600 ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైతే ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే అధికారం ఉంటుందని వివరిం చారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా ఉప ఎన్నికల అధికారి నారాయణ అమిత్ ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రక్రియను వివరిం చారు. సమావేశానికి బి ఆర్ఎస్ నుండి కంచర్ల భూపాల్ రెడ్డి, మల్లికార్జున్, పంకజ్ యాదవ్, పిచ్చయ్య, బిజెపి నుండి లింగ స్వామి, బిఎస్పీ నుండి యాదగిరి, టిడిపి తరఫున రఫీక్, సిపిఐఎం తరఫున హాజరైన నర్సి రెడ్డి లు పలు సూచనలు చేశారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి సైదిరెడ్డి ,ఆమ్ ఆద్మీ పార్టీ నుండి ఎస్కే అన్సారి, అద్దంకి రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ,జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి ,తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

# ఇందిరమ్మ ఇండ్లను నాణ్యత ప్రమాణాలతో నిర్మించుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:



సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ సమావేశ మందిరంలో ,మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 48 వార్డుల నుండి 318 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, శుక్రవారం మంచి రోజు అయినందున ముగ్గులు పోసుకొని ఇండ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టాలని,ఇందిరమ్మ ఇండ్లను 400 నుంచి 600 చదరపు అడుగులలో నిర్మించుకోవాలని, ముగ్గులు పోసిన తర్వాత ఫొటో క్యాప్చర్ చేస్తామని బేస్ మెంట్ పూర్తి కాగానే లక్ష రూపాయలు, స్లాబ్ లెవెల్ గోడలు పూర్తి కాగానే లక్ష రూపాయలు, స్లాబ్ పూర్తి కాగానే 2 లక్షల రూపాయలు, ఇల్లు పూర్తి కాగానే లక్ష రూపాయలు ఇలా నాలుగు దశలలో 5 లక్షల రూపాయలను ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని ,రవాణా ఖర్చులు మాత్రం లబ్ధిదారులు తాపీ మేస్త్రీలు, సిమెంటు,ఇనుము లాంటి నిర్మాణసామాగ్రి ధరలు అదుపులో ఉంచేందుకు మున్సిపాలిటీ స్థాయిలో ధరల నియంత్రణకు ఆర్ డి ఓ స్థాయిలో ధరల మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశామని, ఈ కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకొని మేస్త్రీలతో,వ్యాపారస్తులతో మాట్లాడి ధరలను అదుపులో ఉంచేలా చూస్తారని అన్నారు. లబ్ధిదారులందరూ ప్రభుత్వం నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి తక్కువ ఖర్చు తో నాణ్యతతో ఇండ్లు కట్టుకోవాలని కలెక్టర్ అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో 318 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు పత్రాలు ఈరోజు ఇస్తున్నామని, పేదవారికి ఇంకెవరికైనా ఇండ్లు రానివారు ఉంటే మరల దరఖాస్తు చేసుకోవాలని అర్హత ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణు మాధవ్, హౌజింగ్ పిడి సిధార్థ, సూర్యాపేట మున్సిపల్ కమీషనర్ హనుమంత్ రెడ్డి, ఎస్ సి కార్పొరేషన్ ఈ డి శ్రీనివాస్ నాయక్,హౌసింగ్ ఇన్స్పెక్టర్ అబ్దుల్లా, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో ఉచిత కంటి వైద్య శిబిరం

మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపూర్‌లో ఉచిత కంటి శిబిరం లయన్స్ క్లబ్ మెట్‌పల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి శిబిరం.శుక్రవారం మల్లాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ దవఖానవద్దు మెట్పల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించారు ప్రతి ఒక్కరికి కంటి చూపులు ప్రసాదించాలని మంచి సంకల్పంతో మీరు నిర్వహిస్తున్న ప్రోగ్రాంను మా మండల ప్రజల తరఫున మరియు మేము అందరి తరపున మీకు అభినందనలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలోజిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి, నల్ల రాజన్న, పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, బద్దం శేఖర్ రెడ్డి, రాఘువాలు, కోటగిరి ఆనంద్ గౌడ్,ఎర్ర భూమయ్యా, మట్ల సోమయ్య, రొండ్ల రాజారెడ్డి, అంతడుపుల నర్సయ్యా, సుద్దపెల్లి, మల్లయ్యా, బండారి రమేష్, ఒడ్డె నర్సయ్యా, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# గానకోకిల 33వ వార్షికోత్సవం

**-20 మందికి నంది పురస్కారాలు ప్రధానం**

**-సెప్టెంబర్ 4న కార్యక్రమం : అధ్యక్షులు మాన్యం రవికుమార్ వెల్లడి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

వివిధ రంగాల్లో అనుభవమున్న ఎందరో కళాకరుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి సమాజానికి పరిచయం చేసిన గానకోకిల కళానికేతన్ 33 వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు అధ్యక్షులు మాన్యం రవికుమార్ తెలిపారు.సెప్టెంబర్ 4 న జగిత్యాల జిల్లా కేంద్రంలోని శుభమస్తు కన్వెన్షన్ (టౌన్ హాల్ )లో సాయంత్రం 6 గంటలకు 33 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని సంస్థ అధ్యక్షులు మాన్యం రవికుమార్, వ్యవస్థాపక అధ్యక్షులు ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్ లు తెలిపారు.వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న 20 మంది కళాకారులూ, సామాజిక వేత్తలకు “నంది“పురస్కారాలు అందిస్తున్నట్లు జగిత్యాలలో శుక్రవారం రవికుమార్, రాజేంద్ర ప్రసాద్ లు వెల్లడించారు.ముఖ్య అతిథులుగా సంస్థ గౌరవ అధ్యక్షులు, కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణతో పాటు పలువురు హాజరువుతున్నారని తెలిపారు.గానకోకిల కళా నీకేతన్ సంస్థ నేపథ్యం...1993లో ఇప్పటి ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్ సారథ్యంలో ఆయన మిత్రులైన ఎలగందుల రవి, స్వర్గీయ మచ్చ రవి,మామిడిపెల్లి అర్జున్,జంగిలి గోపి, మాన్యం రవికుమార్,తదితరులతో కలిసి “గానకోకిల కళా నీకేతన్“ అనేసంస్థను ఏర్పాటు చేసి, ఎల్.రమణ ను గౌరవ అధ్యక్షులుగా నియమించారు.

# గ్రామపంచాయతీ ఎన్నిక దృష్ట్యా ఓటరు జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

**–జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:




గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఓటరు జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, రాజకీయ పార్టీ ప్రతినిధులతో కోరారు.శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లోరాష్ట్ర ఎన్నికల సంఘం సూచన మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో, జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ ఓటరు జాబితా తయారి, ప్రచురుణ, పోలింగ్ స్టేషన్ల వద్ద జాబితా ప్రచురణ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 28వ తేది న ఓటరు జాబితాను గ్రామ పంచాయతీ ల లో ప్రచురించడం జరిగిందని, జిల్లాలో 486 గ్రామ పంచాయతీ ల లో మొత్తం 6,94,819 మంది ఓటర్లు ఉన్నారని,4388 వార్డులు ఉన్నాయని, 4403 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ నెల 30 న మండల స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని,ఆగస్టు 30 సాయంత్రం లోపు ఓటరు జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా ఎంపిడిఓ లకి తెలియజేయాలని అక్కడికక్కడే సవరించి సెప్టెంబర్ 2 న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని స్పష్టం చేశారు.సెప్టెంబర్ 2 న తుది ఓటరు జాబితాను వార్డుల ప్రకారం పబ్లిష్ చేయటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఒక ఓటరుకు రెండు చోట్ల ఓటుకు ఆస్కారం లేదని , ఒక్క చోట మాత్రమే నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. చనిపోయిన ఓటర్ల వివరాలను కుటుంబ సభ్యుల ఆమోదం తీసుకొని తదుపరి తొలగిస్తామని తెలిపారు. ఈ సమావేశం లో జెడ్పి సీఈవో వి వి అప్పారావు, డిపిఓ యాదగిరి,డిఎల్పిఓ నారాయణరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నుండి కొప్పుల వేణారెడ్డి,రాజేశ్వరరావు, ఆజాద్,బిజెపి పార్టీ నుండి హబీద్, క్రాంతి,సిపిఐ ఎం నుండి కోట గోపి,బి ఆర్ ఎస్ నుండి బడుగుల లింగయ్య యాదవ్,నిమ్మల శ్రీనివాస్ గౌడ్,సత్యనారాయణ, వెంకటేశ్వర్లు,వై ఎస్ ఆర్ సి పి నుండి రమేష్, సి పి ఐ నుండి వెంకటేశ్వర్లు,సి పి ఐ ఎం ఎల్ నుండి న్యూ డెమోక్రసి డేవిడ్ కుమార్, ఎలక్షన్ డి టీ వేణు అధికారులు ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దుకై ఎమ్మెల్యే కు వినతి

**-అసెంబ్లీలో తమ సమస్యను విన్నవించాలని**

**ఉపాధ్యాయుల విన్నపం**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

ఉపాధ్యాయుల నూతన పెన్షన్ (సిపిఎస్)విధానాన్ని రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని,ఈవిషయమై అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తమసమస్యను విన్నవించాలని పిఆర్టియు ఉపాధ్యాయులు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కు శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..నూతన పెన్షన్ విధానం వల్ల ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చే ఆసరా పెన్షన్ కంటే చాలా తక్కువ పెన్షన్ వస్తుందని,వృద్ధాప్యంలో ఆర్థికభద్రత,స్థిరత్వం లేకుండా పోతుందని తెలిపారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో నూతన పెన్షన్ రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగావున్న నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ వెంటనే అమలుచేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని ఎమ్మెల్యే సంజయ్ ను కోరారు. రాష్ట్ర అత్యున్నత వేదిక అసెంబ్లీలో చర్చలో భాగస్వాములై కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయించి,ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షను నెరవేర్చాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పిఆర్టియు మెటుపల్లి, ఇబ్రహీం పట్నం మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గంగాప్రసాద్,అశోక్, బాల కిషన్,వెంకటేశ్వరరావు,కోరుట్ల మండల అధ్యక్షుడు వాజిద్,రాష్ట్ర బాధ్యులు చిన్నయ్య,బండి సుధాకర్, నాగరాజు,గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలను పరిశీలించిన అధికారులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

మండలంలోని ఎర్దండి, కోమటి కొండాపూర్ గ్రామాలలో నీట మునిగిన వరి, మొక్కజొన్న, పసుపు తదితర పంటలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ పరిశీలించారు. ఎస్సారెస్పీ నుంచి గోదావరి నదిలో వస్తున్న వరద ఉధృతి కి కొండాపూర్, ఎర్దండి గ్రామంలోని వివిధ వాగులు గోదారి నదిలో కి వెళ్లకుండా ఆ ఉధృతికి పంట పొలాలలో నీరు నిలువ చేరింది. అందువల్ల దాదాపు 500 ఎకరాలలో పంట పొలాలలో నీరు చేరడం జరిగింది.

# కొత్త పరిశ్రమలకు అనుమతులను వేగంగా ఇవ్వాలి

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:

కొత్త పరిశ్రమలకు అనుమతులను వేగంగా ఇవ్వాలి, అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ . అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ మరియు టి.జి.ఐపాస్ కమిటీ”సమావేశంలో వివిధ పరిశ్రమలకు సంబంధించిన అనుమతులు తదితర అంశాల పై సమీక్షి ంచారు.పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులు సకాలంలో అనుమతులు జారీ చేయాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో టీ ప్రైడ్,పధకం కింద 101 వాహనాలకు రాయితీ మంజూరు చేయడం జరిగిందిని, జిల్లాలోని పరిశ్రమలు ముఖ్యంగా రైసుమిల్లులు భద్రతా నిబంధనలను ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ సీతారాం నాయక్, విధ్యుత్ శాఖ ఏ. డి. ఈ అశోక్, జిల్లా టౌన్ !! కంట్రి ప్లానింగ్ అధికారి మాధవి, ఫాక్టరీస్ ఇన్స్పెక్టర్ శ్రీదేవి, ఈ.డి. ఎస్‌సి కార్పొరేషన్ ఎల్. శ్రీనివాస్, తదితర అధికారులు, పాల్గొన్నారు.

# త్రాగు నీటికి ఉపయోగించే నీటి వనరుల్లో గణేష్ నిమజ్జన చేయవద్దు

**-ఎస్పి నరసింహ**

సూర్యాపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:



త్రాగు నీటికి ఉపయోగించే నీటి వనరుల్లో గణేష్ నిమజ్జన చేయవద్దు అని జిల్లా ఎస్పి నరసింహ ఒక ప్రకటనలో తెలిపినారు. భద్రత చర్యల దృష్ట్యా నాగార్జున సాగర్, శ్రీశైలం డ్యాం లలో గణేష్ నిమర్జనాలు నిషేధించారు అన్నారు. అలాగే మంచి నీటి అవసరాలకు ఉపయోగించే కాల్వల్లో, పాలేరు రిజర్వాయర్ లలో నిమర్జనం చేయడానికి అవకాశంలేదు అన్నారు. మునగాల వద్ద సాగర్ కేనాల్ నందు నిమార్జనాలు చేయవద్దు అన్నారు. ఎక్కవ దూరం ప్రయాణం చేయకుండా జాగ్రత్తలు పాటిస్తూ స్థానికంగా ఉన్న చెరువులు, కుంటల్లో గణేష్ నిమర్జానాలు చేయడం మంచిది అని ఎస్పి గారు సూచించారు. నిమర్జనం సమయ ఈత రానివారు, పిల్లలు నీటిలోకి దిగవద్దు అని కోరారు. అధికారుల సూచనలు పాటించాలి అన్నారు, ఉత్సవ కమిటీ సభ్యులు స్థానిక అధికారులను సంప్రదించి ప్రమాదాలకు దూరంగా ఉంటూ నిమర్జనం ప్రక్రియ చేసుకోవాలని అన్నారు.

# మహిళ ఏఈఓ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన తుంగతుర్తి ఏవో

తుంగతుర్తి. ఆగస్టు 29. ప్రభాత వార్త:

తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక మహిళ ఏఈవో ను నియోజకవర్గ పరిధిలోని తుంగతుర్తి తో పాటు మరో మండల ఏఓలు అసభ్యంగా ప్రవర్తించి వేధించినట్లు సదరు మహిళా ఏఈవో ఆరోపిస్తున్నారు. ఇందుకు సంబంధించి శుక్రవారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారుల సమక్షంలో ఏవో పై సదరు మహిళ ఏ ఈ ఓ తనను వేధించినట్లు ఆరోపించడమే కాక వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సదరు మహిళా ఏఈవో మాట్లాడుతూ తాను గత కొంతకాలంగా వీరితో ఇబ్బంది పడుతున్నానని వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు.

# కేటీఆర్ విమర్శలు మానుకోవాలి

ఎల్లారెడ్డిపేట ఆగస్టు 29,ప్రభాత వార్త:

ఎల్లారెడ్డిపేట మండలం సింగసముద్రం సందర్శించిన సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ శుక్రవారం కేటీఆర్ చేస్తున్న విమర్శలు మానుకోవాలని అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగసముద్రం పరిధిలోని ఏడు గ్రామాలలో 2500 ఎకరాల భూమికి జీవనాధారంగా ఉందన్నారు పూర్తిస్థాయి నీటిమట్టం రావడంతో అలుగులు పారుతుండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించడం జరిగిందన్నారు గంభీరావుపేట మండలంలోని నర్మాలలో మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు గతంలో 15 సంవత్సరాలు అధికారంలో ఉండి తొమ్మిదవ ప్యాకేజీ పను లను పూర్తి చేయలేని అసమర్థ ఎమ్మెల్యేగా మిగిలిపోవడం జరిగిందన్నారు నర్మాలప్రాజెక్టు కింద లింగన్నపేట వద్ద బ్రిడ్జిలు కట్టక ఈ ఇబ్బందికరమైన పరిస్థితులు దాపూరించాయని అన్నారు ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే చేస్తూ ప్రజల ఇబ్బందులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నప్పటికీ ఎమ్మెల్యే కేటీఆర్ ముఖ్యమంత్రిని విమర్శించడం అదేపనిగా పెట్టుకోవడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాలం పుష్కలంగా అవుతుందని గత రెండు సంవత్సరాల నుండి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగునీరు అందుబాటులోకి రావడం జరిగిందన్నారు

# శ్రీ వారి సేవలో దేవాదాయశాఖ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్

**స్వామివారి క్షేత్ర మహిమను తెలియజేసే బొమ్మల పుస్తకాలు, ఎల్ఈడి స్క్రీన్ ఆవిష్కరణ**

**యాదగిరిగుట్ట ఆగస్టు 29 ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారిని దేవాదాయ శాఖ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ప్రత్యేక స్వాగతం పలికారు. ఆలయంలో స్వయంభుల దర్శనం చేసుకున్నారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి అభిషేక లడ్డూ ప్రసాదం అందజేశారు. శ్రీ స్వామి వారిప్రసాదము, ఫోటో అందజేసారు. దర్శనానంతరము శ్రీ స్వామి వారి క్షేత్ర మహత్యమునకు సంబందించి బొమ్మల పుస్తకమును, భక్తుల సౌకర్యార్థము ఆలయ మాడ విధులలో ఏర్పాటు చేయబడి నఎస్ఇడి స్క్రీన్లను ప్రారంభించారు. దేవస్థాన కార్యాలయము నందు ఆలయ ఈవో



ఎస్. వెంకటరావు, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, వై టి డి ఏ వైస్ చైర్మన్ జి. కిషన్ రావు, లతో ఆలయ అభివృద్ధి పనులకు, టెంపుల్ సిటి జియోగ్రాఫికల్ ఏరియా ఫైనలైజేషన్ కు సంబందించి సమీ క్షసమావేశము నిర్వహించారు. ఈ సమావేశములో అనువంశిక ధర్మకర్త భాసకరాయణి నరసింహమూర్తి, అధనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి, దేవాదాయశాఖ ఉప కమీషనరులు కె. వినోద్ రెడ్డి, కృష్ణప్రసాద్, వెంకటేష్, జిల్లా పంచాయితీ అధికారి, రెవెన్యూ డివిజినల్ అధికారి, భువనగిరి, అసిస్టెంట్ డైరెక్టర్, సర్వేలాండ్స్, యాదగిరిగుట్ట, భువనగిరి మున్సిపల్ కమీషనర్లు, దేవస్థాన డిప్యూటి ఇ.ఓ. ఇతర జిల్లా ఉన్నతాధి



కారులు పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశములో భాగంగా డిజిపిఎస్ (డిజిటల్) సర్వే చేయబడి నఆలయ భూములు, వైటిడిఏ భూములు దేవస్థాన పరిసరాలలో గల ప్రభు త్వభూములు అన్నింటికి హద్దులు నిర్ధారించుచూ దేవాదాయ చట్టం అమెండ్మెంట్ సంబందించి వివరములు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తిలకించి సమీక్షించారు. అనంతరం ఇటీవలే ఏర్పాటు చేయబడిన గరుధ ట్రస్టుకు సంబందించి భక్తులను భాగస్వాములుగా చేస్తూ పలు ప్రాథమిక విధివిధానాలు ఏర్పాటు చేసారు.

# ఘనంగా ధ్యాన్చంద్ జయంతి వేడుకలు

**ఆలేరు ఆగస్టు 29 ప్రభాతవార్త :**



ఆలేరు పట్టణ కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో మేరా యువ భారత్ యాదాద్రి భువనగిరి జిల్లా సౌజన్యంతో ప్రపంచ హాకీ కీరాకారుడు ధ్యాన్చంద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం క్రీడాకారులను సన్మానించారు ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు కటిక శ్రీనివాస్, మదని పిలిఫ్, జోసఫ్, కృష్ణ, పూల చంద్ర కుమార్, మురళి, యాట సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# వాగుల పై బ్రిడ్జిలను ఎత్తుగా నిర్మాణం చేపట్టాలి

**ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించాలి**

**మోటకొండూర్ ఆగష్టు 29, ప్రభాతవార్త:**



మోటకొండూర్ వాగులపై బ్రిడ్జిలను ఎత్తుగా నిర్మాణం చేపట్టాలని. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించాలని భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు యెల్లంల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని కాటేపల్లి వాగు, మోటకొండూర్ బిక్కేరు వాగు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, ప్రాథమిక పాఠశాలను నాయకు లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో సబ్ రిజిస్టర్ తాసిల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యా లయాలకు స్థలాలు కేటాయించి పక్కాభవనాలు నిర్మించాలని. ప్రతి ఏడాది వర్షాకాలంలో కాటేపల్లి నుంచి మోటకొండూర్ కు వచ్చే మార్గంలో ఉన్న రెండు వాగుల వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతు న్నారని వాగులు పొంగిపొర్లడం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడు తుందని వాగుల పై వెంటనే బ్రిడ్జిలు ఎత్తుగా నిర్మించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం, ఎస్సీ బాలుర వసతి గృహంలో సబ్ రిజిస్టర్ తహసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిర్ర రవీందర్, అనంతుల పాండు రంగారెడ్డి, పల్లా జితేందర్ రెడ్డి, గాజుల బాలరాజ్ గౌడ్, మల్గ అశోక్, భూమండ్ల సతీష్, పేరబోయిన నరేష్, శివ శంకర్, జూలికపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# కేసు నమోదు

**నడిగూడెం, ఆగస్టు 29, ప్రభాతవార్త:**

మండలంలోని చెన్నకేశవపురం గ్రామానికి చెందిన గొబ్బినరేష్ తో గొడవ పడి దాడి చేసిన కేసులో నిందితులపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు స్టేషన్ ఇంచార్జ్, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన గోసుల సాంబయ్య, గోసుల కన్నమ్మ, మహేష్, మైసయ్య లు గొడవ పడిన విషయంలో ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గోసుల సాంబయ్య, కుటుంబ సభ్యులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు స్టేషన్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నరేష్ భార్య ఉమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గణనాధునికి కొనసాగుతున్న ప్రత్యేక పూజలు

**రాజాపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:**



రాజపేట మండలంలో వినాయక నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక పూజా కార్యక్రమాలు మూడవరోజు శుక్రవారం కూడా భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఈ సందర్భంగా మంటపాల వద్ద గణనాధునికి పలువురు పుణ్య దంపతులు పూజలు చేయగా భక్తుల అధిక సంఖ్యలో మంగళహారతులతో హాజరై స్వామి వారిని కొలిచారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజలు నిర్వహించగా బెజుగం శ్రీనివాసులు సరిత దంపతులు పూజల్లో పాల్గొన్నారు. సాయంత్రం మహిళలు సామూహిక లలిత సహస్రనామార్చనలు చేశారు. ఏసిపి శ్రీనివాస నాయుడు యాదగిరిగుట్ట రూరల్ సిఐ మాదాసు శంకర్ గౌడ్ ఎస్ఐ అనిల్ కుమార్ పోలీస్ బృందం మండలంలోని పలు గ్రామాల్లోని వినాయక మండపాలను సందర్శించారు నిర్వాహకులకు పలు సూచనలు ఇచ్చారు.

# మండలంలో కొనసాగుతున్న పోరుబాట

**నడిగూడెం, ఆగస్టు 29, ప్రభాతవార్త:**



ప్రజా సమస్యలపై మండలంలో సిపిఎం పోరుబాట కొనసాగుతుంది. శుక్రవారం మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో పోరుబాట చేపట్టారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ సర్వే నిర్వహించారు. సమస్యల పరిష్కారంలో పాలకులు శ్రద్ధ చూపాలన్నారు. గ్రామాల్లో పలు సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ మండల కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ కోరట్ల శ్రీనివాస్, రేఖ తిరపయ్య, శాఖ కార్యదర్శి సంపతి పిచ్చయ్య, సంపత్ చిన్న గోపాల్, శ్రీకాంత్, రాములమ్మ, రాంబాయి, ఎంకమ్మ, సక్కుబాయి, ఈరమ్మ, నాగమణి, శిరీష, శ్రీలత, వెంకటమ్మ, బుచ్చమ్మ, పూజిత, సంపత్ గోపాల్, ఏడుకొండలు, ఎంకన్న, చినరామయ్య, వీరబాబు, ప్రసాద్, పెద్ద గోపయ్య, వెంకన్న, నాగమణి సైదులు, కనకారావు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తండాలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

**రాజాపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త:**



మారుమూల గిరిజన ప్రాంతం అయిన పుట్టగూడెం తండాలో ప్రతి పేద గిరిజన ఆదివాసి బిడ్డలు సొంత ఇంటి కళ నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యం అని ఎంపీడీవో నాగవేణి అన్నారు. శనివారం ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. గ్రామంలో 13 ఇండ్లు మంజూరు కాగా 12 ఇండ్లు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో కిషన్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బూడిగే పెంటయ్యగౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ నాయక్,, పంచాయతీ కార్యదర్శి శశికాంత్ గౌడ్, ఓబీసీ మండల అధ్యక్షుడు సుధాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్, జిలేందర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, నగేష్ నాయక్, రాందాస్ నాయక్, అరుణ్ నాయక్, మోహన్ నాయక్, చంద్య నాయక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన ఏ ఈ

**తుర్కపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా పెరుగుతున్న లోడు కారణంగా గ్రామంలో ప్రజలకు లో వోల్టేజ్ వలన ఇబ్బందులు ఉన్నందున జూనియర్ లైన్మెన్ సాయికుమార్ ఈ విషయాన్ని ఏ ఈ బిక్షపతి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి ఓవర్ లోడ్ సమస్యను పరిష్కరించడానికి 25 కే.వి ట్రాన్స్ఫర్ ను మంజూరి చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యుత్ ఏఈకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్ రాజు, గ్రామస్తులు మహేందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి ,మహేందర్, ప్రవీణ్ భాను పాల్గొన్నారు.

# గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ చేసిన గౌటీ లక్ష్మణ్

**రాజాపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త:**

గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన తిప్పన బోయిన మల్లమ్మ కుటుంబానికి గౌటే లక్ష్మణ్ శుక్రవారం 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు తిప్పన బోయిన కిష్టయ్య, లచ్చయ్య, పోశయ్య, కర్ణాకర్, పుంటి కూర మంకయ్య, వరిమడ్ల కనకయ్య, గౌటే ప్రశాంత్, ఎనబోయిన వెంకటేష్, గౌటే కృష్ణ, గౌటే సతీష్, గౌటే అరుణ్, గౌటే భాస్కర్, దార్ల కనకరాజు, సాధనమైన విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.